# పెన్ పవర్

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 119 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : బాపట్ల | ఆదివారం 4 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 119 | PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : BAPATLA | SUN 4 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం

- పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు
- దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి



పెన్ పవర్ డెస్క్:పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్–డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (CMIE) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం వాటాను ఆకర్షించడం గమనార్హం.

## తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

- పోరాట పటిమ, చైతన్యం, తెగింపు తెలంగాణ నుంచే వచ్చాయన్న పవన్ కల్యాణ్
- రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న పవన్ కల్యాణ్
- పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని జనసైనికులకు సూచన



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ప్రసాదించిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత

వివరాలు 2లో..

## నటుడు విజయ్, రాహుల్ గాంధీ మంచి మిత్రులు



### టీవీకే పార్టీ అధికార ప్రతినిధి

- టీవీకే, కాంగ్రెస్ కూటమి పొత్తుకు సంకేతాలు ఇచ్చిన అధికార ప్రతినిధి
- మతతత్వానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో రెండు పార్టీల విధానాలు ఒకేలా ఉంటాయని వ్యాఖ్య
- ఆ కోణంలో కాంగ్రెస్, టీవీకే భాగస్వాములన్న ఫెలిక్స్ గెరాల్డ్

వివరాలు 2లో..

## వెనెజులాపై అమెరికా దాడి... భగ్గుమన్న రష్యా, ఇరాన్, క్యూబా



- వెనెజులాపై అమెరికా భారీ సైనిక దాడి, అధ్యక్షుడు మదురో నిర్బంధం!
- ఇది సార్వభౌమాధికారంపై దాడిగా అభివర్ణించిన పలు దేశాలు
- అమెరికా చర్యను తీవ్రంగా ఖండించిన రష్యా, ఇరాన్, క్యూబా
- వెంటనే ఐరాస భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్
- వెనెజులా ప్రజలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేసిన రష్యా

వివరాలు 2లో..

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం



- కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో తెలిపిన కేంద్రమంత్రి
- తన కుక్‌తో కలిసి ఢిల్లీలోని గడ్కరీ ఇంటికి వెళ్లిన ఫరా ఖాన్
- తన మామకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటిని సైతం తొలగించినట్లు కేంద్ర

వివరాలు 2లో..

## గోవిందరాజస్వామి ఆలయంపైకి ఎక్కిన మందుబాబు... భూమన తీవ్ర వ్యాఖ్యలు

- ఆలయంపైకి మందుబాబు ఎక్కడం చాలా దుణమన్న భూమన
- కూటమి ప్రభుత్వంలో టీటీడీ ప్రతిష్ట మంటగలుస్తోందని వ్యాఖ్య
- టీటీడీ ఛైర్మన్ వీఐపీల సేవలో మునిగిపోయారని విమర్శ



పెన్ పవర్ డెస్క్:శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో జరిగిన ఘటన టీటీడీ భద్రతా వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఆలయ రాజగోపురంపైకి మద్యం సేవించిన ఒక వ్యక్తి ఎక్కి.. "మందు ఇవ్వకపోతే కిందకు దిగను" అంటూ హల్‌చల్ చేయడం భక్తులను కలవరపెట్టింది. ఈ ఘటనపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సంఘటన జరగడం భద్రత ఎంత డొల్లగా ఉందో స్పష్టంగా చూపిస్తోందని ఆయన

వివరాలు 2లో..

## జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

- భోగాపురం విమానాశ్రయం ఘనత జగన్ దేనన్న అమర్నాథ్
- ఉత్తరాంధ్ర ప్రజల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కితాబు
- ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన ఘనత పూర్తిగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కొనియాడారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూ సమీకరణ, భూ వివాదాల పరిష్కారం అన్నీ జగన్ హయాంలోనే జరిగాయని

వివరాలు 2లో..

## "ఎక్కువ తోమకండి సార్, అరిగిపోతాం"... చంద్రబాబుతో సరదా ఘటనలు గుర్తుచేసుకున్న ఎల్వీ

- పని విషయంలో చంద్రబాబు చాలా సీరియస్‌గా ఉంటారని వెల్లడి
- వినాయక చవితి రోజు కూడా బస్సులోనే రివ్యూ పెట్టారని గుర్తుచేసుకున్న వైనం
- ఆయన హయాంలోనే హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డులో ప్రపంచ స్థాయి సంస్కరణలు
- గతంలో అధికారులకు విలువ ఉండేదని, ఇప్పుడు ఆ స్క్రిప్ట్ మారిపోయిందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి రిటైర్ అయిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తనకున్న అనుబంధాన్ని, ఆయన పనితీరును వివరిస్తూ ఒక ఆసక్తికరమైన ఘటనను పంచుకున్నారు.

వివరాలు 2లో..

## కొనసాగుతున్న మరో ఎన్ కౌంటర్... 12 మంది మావోయిస్టుల మృతి

- దక్షిణ బస్తర్ జిల్లా అడవుల్లో కాల్పుల మోత
- ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన కాల్పులు
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులపై భద్రతా బలగాలు విరుచుకుపడుతున్నాయి. బీజాపూర్ జిల్లా దక్షిణ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందన్న సమాచారం అందడంతో

వివరాలు 2లో..

## ఆకాశంలో అద్భుతం..2026లో కనువిందు చేసిన తొలి సూపర్‌మూన్



పెన్ పవర్ డెస్క్:ఆకాశంలో అద్భుతం.. చందమామ జిగేల్ మంటూ వెలుగులు చిమ్ముతూ చూసేవారిని అబ్బురపర్చాడు. సాధారణ పౌర్ణమికంటే పెద్దదిగా, ప్రకాశవంతంగా చంద్రుడు కనిపించాడు. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఆకాశంలో సూర్యాస్తమయం తర్వాత ప్రకాశవంతంగా, పెద్దగా దర్శనమిచ్చాడు. 2026లో తొలిసారి స్కైవాచర్లకు కనువిందు చేశాడు సూపర్ మూన్. వోల్ఫ్ పౌర్ణమి సందర్భంగా

వివరాలు 2లో..

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం



- కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో తెలిపిన కేంద్రమంత్రి
- తన కుక్‌తో కలిసి ఢిల్లీలోని గడ్కరీ ఇంటికి వెళ్లిన ఫరా ఖాన్
- తన మామకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టినప్పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటిని సైతం తొలగించినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పని విషయంలో తనకు అందరూ సమానమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి ఈ విషయాలు తెలిపారు. తన కుక్ దిలీప్‌తో కలిసి ఫరా ఖాన్ ఢిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. గడ్కరీ తన భార్య కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు.తన గ్రామంలో రోడ్డు వేయాలని ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో కేంద్రమంత్రిని అభ్యర్థించారు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### బ్రెయిలీ లిపి రూపశిల్పికి శతకోటి వందనాలు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఒక బిలియన్ అంగవైకల్యం ఉన్న అభాగ్యుల ఉన్నారు. వీరిలో దృష్టి లోపం లేదా దోషం ఉన్న వారు జీవితాంతం చీకటిలో బతుకుతూ, పౌర సమాజానికి దూరంగా, పరిమిత కదలికలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంధులు ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ ఉపాధులు, విద్యాభ్యాసం లాంటి కనీస అవసరాలకు దూరంగా బతుకులను ఈడుస్తున్నారు. అంధుల్లో అధిక శాతం పేదరికం, హింస, నిర్లక్ష్యం, దుర్వినియోగం, స్వేచ్ఛ, ఒంటరితనం, పరిమిత సమాచారం, మానవ హక్కుల ఉల్లంఘనలను నిత్యం అనుభవిస్తున్న వారే అధికంగా ఉండడం విచారకరం. దృష్టి దోషంతో బాధపడుతున్న వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడం, వారి అభ్యున్నతికి కృషి చేయడం, విద్యావకాశాలు కల్పించడం, ఉద్యోగ ఉపాధుల్లో వారికి పెద్ద పీట వేయడం లాంటి లక్ష్యాలను అధిగమించడంతో ఆ వర్గాలకు బ్రెయిలీ లిపి ఒక అద్భుత వరంగా మారడంతో ప్రతి ఏట 04 జనవరిన ప్రపంచ మానవాళి "ప్రపంచ బ్రెయిలీ దినం" ఘనంగా నిర్వహిస్తున్నది. బ్రెయిలీ లిపిని కనుగొన్న అంధ మేధావి "లూయిస్ బ్రెయిలీ" పుట్టిన రోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. అక్షరాలు, అంకెలు, లెక్కలు, సంగీత సంకేతాలు, శాస్త్రీయ సంకేతాలను సూచించడానికి పేపరుపై ఆరు చుక్కలతో రాసిన విలక్షణ లిపిని ఇతర అంధులు తమ చేతి స్పర్శతో చదువుకోగల ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష" అని పిలుస్తున్నాం. 19వ శతాబ్దంలో లూయిస్ బ్రెయిలీ తన 11వ ఏటనే ప్రారంభించిన బ్రెయిలీ లిపిని తొమ్మిదేళ్లు శ్రమించి ఒక నిర్దిష్ట రూపం ఇవ్వడం జరిగినా తను చనిపోయిన తర్వాత మాత్రమే ఈ లిపికి బహుళ ఆదరణ లభించడం ప్రారంభమైనది. పూర్తి, పాక్షిక అంధులకు అపురూప వరంగా నిలుస్తున్న బ్రెయిలీ లిపిని ఉపయోగించుకున్న అంధులు తమ విద్య, విజ్ఞానం, భావ ప్రకటన స్వేచ్ఛ, అభిప్రాయాల వితరణ, ఉద్యోగ ఉపాధులు, సామాజిక సమ్మిళిత అంశాల్లో ముందుకు సాగడం హర్షదాయకం. 04 జనవరి 1809న జన్మించిన లూయిస్ బ్రెయిలీ తన 3వ ఏట జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు దృష్టిని కోల్పోయినప్పటికీ పాఠశాల విద్యను చురుకుగా కొనసాగిస్తూనే అంధులకు ఉపయుక్తం అయ్యే విధంగా ప్రత్యేక లిపిని రూపొందించడం ప్రారంభించారు. అంధులు చదవడం, రాయడానికి ఉపయోగపడుతున్న బ్రెయిలీ లిపి నేటి అంధుల పాఠశాలల ఉపాధ్యాయులకు, అంధ విద్యార్థులకు, తల్లితండ్రులకు, సంరక్షకులకు, శాస్త్ర సాంకేతిక నిపుణులకు ఒక సవాలుగా నిలుస్తున్నది. నేడు ప్రపంచవ్యాప్త అంధ వర్గాలకు అద్వితీయ వరంగా మారిన బ్రెయిలీ లిపి నేడు విశ్వవ్యాప్త విద్యాలయాల్లో బోధనలకు ఉపయోగపడడం, వారి అభ్యున్నతికి బాటలు వేయడం, అంధుల చీకటి బతుకుల్లో వెలుగులు నింపడం జరుగుతోంది. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న ఈ ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష లేదా లిపి"గా పిలుచుకోవడం సముచితంగానే కాకుండా బ్రెయిలీ చేసిన కృషికి విలక్షణ గుర్తింపుగా నిలుస్తున్నది. బ్రెయిలీ లిపిని ఆసరాగా చేసుకొని అంధులు పేదరికంలోంచి బయట పడడం, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయడం, మానవ హక్కులను అనుభవించడం, మేధావులుగా నిలవడం, ఉద్యోగ ఉపాధులు పొందడం నిరంతరం కొనసాగాలని కోరుకుందాం. 2026 ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ ఇతివృత్తంగా "అంధులు, దృష్టిదోషం ఉన్న అభాగ్యులను అక్కున చేర్చుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. అంధుల సాధికారతకు పెద్ద పేట వేస్తూ బ్రెయిలీ లిపి చుక్కలతో వారి ముఖాల్లో ఆనందభాష్పాలను దర్శిద్దాం. బ్రెయిలీ జీవితం అంధులకే కాకుండా చూపుగల మనందరికి కూడా దారి దీపం కావాలి, మనకు నిత్య ప్రేరణగా నిలవాలి.

# తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని ఆయన అన్నారు.(రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పోటీ చేయడం మాత్రం అలవాటు చేసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరూ శత్రువులు కాదని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని, విధానాలపైనే అని అన్నారు.ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే జనసేన రాజకీయాల్లో పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జన సైనికుడిపై ఉందని అన్నారు. వంద మైళ్ల దూరం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవా

లని హితవు పలికారు.జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తల సమావేశంలో ఆయన సూచించారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కల్యాణ్ అన్నారు. కష్టకాలంలో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని ఆయన అన్నారు.

# నటుడు విజయ్, రాహుల్ గాంధీ మంచి మిత్రులు

తమ పార్టీ అధినేత, నటుడు విజయ్, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మంచి మిత్రులని టీవీకే పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ తెలిపారు. రానున్న తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో టీవీకే, కాంగ్రెస్ కూటమి ఏర్పాటుకు కసరత్తులు జరుగుతున్నాయని, ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేతలతో టీవీకే అధ్యక్షుడు విజయ్ చర్చిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో పొత్తుకు సంకేతాలు ఇచ్చారు. లౌకికవాదం, మతతత్వానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో టీవీకే, కాంగ్రెస్ పార్టీ విధానాలు ఒకే విధంగా ఉంటాయని అన్నారు. ఆ కోణంలో చూస్తే తాము భాగస్వాములమని అన్నారు. విజయ్, రాహుల్ గాంధీ కూడా మంచి మిత్రులని పేర్కొన్నారు. కాంగ్రెస్, టీవీకే పొత్తుకు చాలా

అవకాశాలు ఉన్నప్పటికీ, ఇరువర్గాలు కొన్ని విషయాలపై చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు.

పొత్తు ప్రతిష్ఠంభనకు తమిళనాడు కాంగ్రెస్ పార్టీయే కారణమని అన్నారు. ఇక్కడి నేతలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం టీవీకేతో కలవడానికి వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు. ఇరుపార్టీల మధ్య పొత్తు కుదిరితే మైనారిటీ, బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా కాపాడుకోవచ్చని అన్నారు.

## ఆకాశంలో అద్భుతం..2026లో కనువిందు చేసిన తొలి సూపర్‌మూన్

- మొదటి పేజి తరువాయి

కనిపించే ఈ సూపర్ మూన్ వోల్ఫ్ మూన్ అని కూడా అంటారు. సాధారణ పౌర్ణమికంటే పెద్దదిగా, ప్రకాశవంతంగా కనిపించింది. ఈ ఏడాది సాధారణ పౌర్ణమి కంటే దాదాపు 30 శాతం ప్రకాశవంతంగా , దాదాపు 14 శాతం పెద్దదిగా కనిపించాడు. చాలా మంది స్కైవాచర్లు ఎటువంటి ప్రత్యేక పరికరాలు లేకుండా దృశ్యాన్ని ఆస్వాదించారు. గౌహతిలో చంద్రుడు వెచ్చని నారింజ-పసుపు రంగులో తక్కువ ఎత్తులో కనిపించాడు. భువనేశ్వర్, కోల్ కతా, లక్నోలలో కూడా ఇదే దృశ్యం కనిపించింది. అక్కడ ప్రజలు ప్రకాశించే చంద్రుని ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. జనవరి నెలలో వచ్చే పౌర్ణమి చంద్రుడిని వోల్ఫ్ మూన్ అని పిలుస్తారు. ఉత్తరాది జానపద కథల నుంచి ఈ పేరు వచ్చింది. అక్కడ ప్రజలు దీర్ఘ శీతాకాలపు రాత్రులలో తోడేళ్ళు ఎక్కువగా అరుస్తాయని నమ్ముతారు. చంద్రుడిని కొన్నిసార్లు యూల్ తర్వాత చంద్రుడు అని కూడా పిలుస్తారు.సూపర్ మూన్ ను కంటితో చూడొచ్చు. అయితే బైనాక్యులర్లు, చిన్న టెలిస్కోప్ లను ఉపయోగించి చూస్తే చంద్రుని ఉపరితలం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. అక్టోబర్ లో ప్రారంభమై నాలుగు నెలలు సాగిన సూపరమూన్ పరుగుకు సూపర్మూన్ ముగింపు పలికింది. ఇలాంటి అద్భుత దృశ్యాలను చూడాలంటే.. 2026 చివరి వరకు వేచి చూడాల్సిందే.

# వెనెజులాపై అమెరికా దాడి... భగ్గుమన్న రష్యా, ఇరాన్, క్యూబా

వెనెజులాపై అమెరికా శనివారం భారీ సైనిక దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బంధించి దేశం నుంచి తరలించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ప్రకటించారు. అమెరికా చేపట్టిన ఈ చర్యను రష్యా, ఇరాన్, క్యూబాతో సహా పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది వెనెజులా సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను దారుణంగా ఉల్లంఘించడమేనని మండిపడ్డాయి.అమెరికా చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని రష్యా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ఇలాంటి చర్యలను సమర్థించుకోవడానికి ఉపయోగించే సాకులు నిలకడలేనివి. కేవలం సైద్ధాంతిక శత్రుత్వం వల్లే ఈ దాడి జరిగింది. లాటిన్ అమెరికా శాంతి క్షేత్రంగానే ఉండాలి. వెనెజులా తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే హక్కుకు హామీ ఇవ్వాలి. వెనెజులా ప్రజలకు మా సంఘీభావం ఉంటుంది" అని రష్యా స్పష్టం చేసింది. ఈ అంశంపై తక్షణమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలన్న వెనెజులా డిమాండ్‌కు రష్యా మద్దతు ప్రకటించింది.మరోవైపు, క్యూబా అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్-కెనెల్ ఈ దాడిని 'నేరపూరిత చర్య'గా అభివర్ణించారు. ఇది వెనెజులా ధైర్యవంతులైన ప్రజలపై జరుగుతున్న 'అగ్రరాజ్య ఉగ్రవాదం' అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ కూడా అమెరికా చర్యను పిరికిపంద చర్యగా ఖండించారు.ఇరాన్ విదేశాంగ శాఖ కూడా అమెరికా దాడిని తీవ్రంగా ఖండించింది. ఇది దురాక్రమణ చర్య అని, ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రాథమిక సూత్రాలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. తన సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునే హక్కు వెనెజులాకు ఉందని, అమెరికా 'దండయాత్ర'ను తక్షణమే ఆపడానికి అంతర్జాతీయ సమాజం తన చట్టపరమైన, నైతిక బాధ్యతను నెరవేర్చాలని ఇరాన్ పిలుపునిచ్చింది.

## జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

అమర్నాథ్ గుర్తుచేశారు. భూములు ఇచ్చిన రైతులు, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో దాదాపు రూ.1,100 కోట్ల భారీ పరిహారాన్ని జగన్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇది గత ప్రభుత్వాలు చేయలేని పని అని వ్యాఖ్యానించారు.2023 మే 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు జగన్ శంకుస్థాపన చేశారని, 2025 డిసెంబర్ నాటికి తొలి విమానం ల్యాండ్ అయ్యేలా జీఎంఆర్ సంస్థకు స్పష్టమైన టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అదే ప్రణాళికలో భాగంగానే ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అయితే ఎన్నికల ముందు ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టేందుకు 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు హడావిడిగా శంకుస్థాపన చేశారని అమర్నాథ్ ఆరోపించారు. మొత్తం 2,700 ఎకరాలు అవసరమైతే, చంద్రబాబు హయాంలో 250 ఎకరాలు కూడా సేకరించలేదని తీవ్ర విమర్శలు చేశారు. జగన్ చేసిన కష్టాన్ని, ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితాన్ని తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనికి అసలు శిల్పి జగనేనని చెప్పారు.

# "ఎక్కువ తోమకండి సార్, అరిగిపోతాం"... చంద్రబాబుతో సరదా ఘటనలు గుర్తుచేసుకున్న ఎల్వీ

- మొదటి పేజి తరువాయి

పని రాబట్టడంలో చంద్రబాబు తీవ్రతను, అదే సమయంలో తన చమత్కారాన్ని గుర్తుచేసుకున్నారు. 'జర్నలిస్ట్ డైరీ' యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, చంద్రబాబుతో పనిచేయడం ఇబ్బందిగా కాకుండా, ఆయన ఆలోచనా వేగాన్ని అందుకోవడానికి చేసే ఒక తీవ్రమైన కృషిలా ఉండేదని ఆయన అభివర్ణించారు. ఆలోచనా శక్తి లేని అధికారుల్లోకి కూడా తన ఆలోచనలను ప్రవేశపెట్టడానికి చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నించేవారని, ఆయన్ను చూస్తే కొన్నిసార్లు జాలి కలిగేదని సరదాగా వ్యాఖ్యానించారు. ఒకానొక వినాయక చవితి రోజు జరిగిన గమ్మత్తైన సంఘటనను సుబ్రహ్మణ్యం గుర్తుచేసుకున్నారు. అధికారులందరితో కలిసి బస్సులో పర్యటిస్తున్నప్పుడు, అప్పటి హోంమంత్రి దేవేందర్ గౌడ్‌తో, "సార్, ఈరోజు మేమంతా వినాయకుడికి పూజ చేసుకోకుండా 'చంద్రుడిని' చూస్తున్నాం. మాకు ఏదో కీడు జరిగేలా ఉంది, మీరే కాపాడాలి" అని సరదాగా అన్నాను. నా మాటలకు ఆయన పెద్దగా నవ్వేశారు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు, చంద్రబాబు మమ్మల్ని బస్సు ఎక్కించి అక్కడే రివ్యూ మొదలుపెట్టారు. అప్పుడు కూడా వదల్లేదు" అని ఎల్వీ వివరించారు. ఆ రివ్యూ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "కొన్ని డిపార్ట్‌మెంట్లలో మార్పు కనిపిస్తోంది. కానీ దీనికోసం నేను ఎంత శ్రమపడాల్సి వచ్చింది? ఎంత తోమితే ఈ మార్పు వచ్చింది?" అని అన్నారని ఎల్వీ తెలిపారు. సరిగ్గా అదే సమయంలో తాను ఎదురుగా ఉండటంతో, "సార్, మమ్మల్ని మరీ ఎక్కువగా తోమకండి. అరిగిపోతాం" అని అన్నట్లు చెప్పారు. దానికి చంద్రబాబు నవ్వు ఆపుకుని, "నీతో ఇదే ప్రాబ్లం సుబ్రహ్మణ్యం, వర్క్‌ను సీరియస్‌గా తీసుకోవు" అని అన్నారని ఆనాటి సంభాషణను గుర్తుచేసుకున్నారు.

అయితే, చంద్రబాబు అంత సీరియస్‌గా పనిచేయడం వల్లే అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. ఆయన హయాంలో హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డులో ప్రపంచ స్థాయి సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆ సంస్కరణలను చూసి ప్రపంచ బ్యాంకు సైతం ఆశ్చర్యపోయిందని, వాటర్ సెక్టార్‌పై అధ్యయనం చేయాలనుకునే వారిని హైదరాబాద్‌కు పంపించేదని తెలిపారు. ఢిల్లీ జల్ బోర్డు బృందం కూడా

ఇక్కడికి వచ్చి తమ పనితీరును అధ్యయనం చేసిందని గుర్తుచేశారు. రెవెన్యూ పెంపు, జవాబుదారితనం, సిటిజన్ చార్టర్ వంటి అంశాలపై చంద్రబాబు లోతుగా దృష్టి సారించేవారని ఆయన ప్రశంసించారు.తొమ్మిది మంది ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన అనుభవం తనకు ఉందని చెబుతూ, గతంలో అధికారుల సలహాలకు, సూచనలకు ఎంతో గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ 'స్క్రిప్ట్ మారిపోయింది' అని ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అధికారులు స్వేచ్ఛగా పనిచేస్తూ, కొత్త ప్రయోగాలను ప్రోత్సహించే వాతావరణం ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

## కొనసాగుతున్న మరో ఎన్ కౌంటర్... 12 మంది మావోయిస్టుల మృతి

- మొదటి పేజి తరువాయి

డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఈ క్రమంలో ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో అటవీ ప్రాంతంలో దాగి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భద్రతా బలగాలు కూడా వెంటనే ప్రతిస్పందించడంతో రెండు వైపులా ఎదురుకాల్పులు జరిగాయి.కాల్పులు ముగిసిన తర్వాత ఆ ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనా స్థలిలో 3 ఏకే-47 రైఫిళ్లతో పాటు, పలు ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే, ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశముందని భావిస్తున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. జవాన్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎన్‌కౌంటర్ జరిగిన కచ్చితమైన ప్రదేశాన్ని అధికారులు ప్రస్తుతం బయటకు వెల్లడించలేదు. పూర్తి వివరాలు గాలింపు చర్యలు ముగిసిన తర్వాత వెల్లడించే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి.

# గోవిందరాజస్వామి ఆలయంపైకి ఎక్కిన మందుబాబు... భూమన తీవ్ర వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు.గోవింద రాజస్వామి ఆలయంలో జరిగినది అత్యంత దారుణమని వ్యాఖ్యానించిన భూమన... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీ ప్రతిష్ఠ పూర్తిగా మంటగలుస్తోందని ఆరోపించారు. ఎంత సేపు గొప్పలు చెప్పుకోవడమే తప్ప, ఆలయ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేసింది ఏమీలేదని విమర్శించారు. ప్రస్తుత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వీఐపీ సేవల్లో మునిగి, ఆలయ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని భూమన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. తిరుమల కొండపై మద్యం, మాంసం సులభంగా దొరుకుతోందని, ఇది పవిత్రతకు భంగం కలిగించే విషయమని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున భక్తులకు ఇచ్చిన దర్శన చిట్టా ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. దర్శనాల చిట్టాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. భక్తుల గోడును పట్టించుకోవడం మానేశారని, తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నమే కనిపించడం లేదని భూమన అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎంవో నుంచి వచ్చే సిఫార్సు లేఖలకే దర్శనాల్లో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం

- మొదటి పేజి తరువాయి

ఫరా ఖాన్ చమత్కరించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న కాంచన్ మాట్లాడుతూ, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటిని గడ్కరీ కూల్చివేశారని వెల్లడించడంతో వారంతా ఆశ్చర్యపోయారు.మీ మామకు కొత్త ఇల్లు కట్టించి ఇచ్చారా అని ఫరా ఖాన్ గడ్కరీని అడగగా, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తన మామ ఇంటిని కూల్చివేయవలసి వచ్చిందని ఆయన బదులిచ్చారు. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందే పరిహారం అందేలా చూశామని చెప్పారు.

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం

- మొదటి పేజి తరువాయి

మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పని విషయంలో తనకు అందరూ సమానమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి ఈ విషయాలు తెలిపారు. తన కుక్ దిలీప్‌తో కలిసి ఫరా ఖాన్ ఢిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. గడ్కరీ తన భార్య కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు.

తన గ్రామంలో రోడ్డు వేయాలని ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో కేంద్రమంత్రిని అభ్యర్థించారు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని ఫరా ఖాన్ చమత్కరించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న కాంచన్ మాట్లాడుతూ, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటిని గడ్కరీ కూల్చివేశారని వెల్లడించడంతో వారంతా ఆశ్చర్యపోయారు. మీ మామకు కొత్త ఇల్లు కట్టించి ఇచ్చారా అని ఫరా ఖాన్ గడ్కరీని అడగగా, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తన మామ ఇంటిని కూల్చివేయవలసి వచ్చిందని ఆయన బదులిచ్చారు. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందే పరిహారం అందేలా చూశామని చెప్పారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

## పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ కు సోదర వియోగం

సూళ్లూరుపేట, పెన్ పవర్,జనవరి 3ప్రముఖ పారిశ్రామిక కొండేపాటి గంగా ప్రసాద్ సోదరుడు సత్యనారాయణ సోదరుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం కన్నుమూశారు.సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి సత్యనారాయణ చౌదరి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కొండేపాటి గంగా ప్రసాద్ తోపాటు సత్యనారాయణ చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు






## తమ డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన రెయిన్బో స్కూల్ యాజమాన్యం

పెన్ పవర్ కారంపూడి జనవరి 2॥ వెంకటేష్ పెనుగొండ్ల పల్నాడు జిల్లా కారంపూడి మండలం కారంపూడి లోఎన్నో సంవత్సరాలుగా తమ స్కూల్ కి బస్సు డ్రైవర్ గా ఉంటూ తమ సంస్థ కి ఎనలేని సేవలందించి ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన మట్టుపల్లి శ్రీనివాసరావు కుటుంబానికి రెయిన్బో స్కూల్, యాజమాన్యం 2 లక్షల రూపాయలు శ్రీనివాసరావు కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా రెయిన్బో స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ కుటుంబ పోషణకై నిలబడిన శ్రీనివాసరావు చనిపోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని తెలుసుకొని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతోటి రెండు లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించినట్టు వారు తెలిపారు బాధిత కుటుంబానికి అండగా నిలిచిన రెయిన్బో స్కూలు యాజమాన్యాన్ని గ్రామ పెద్దలు అభినందించారు కార్యక్రమంలో రెయిన్బో స్కూల్ యాజమాన్యం వెంకట్రావు, రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మ నాయుడు స్కూల్ విద్యార్థినికి 50 వేల రూపాయలు బహుకరించిన గౌరవ శాసనసభ్యులు జూలకంటి.బ్రహ్మానంద రెడ్డి



స్థానిక బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 2025 మార్చి పదవ తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్ గా నిలిచిన కోనేటి కావ్య శ్రీ 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించింది. నిరుపేద కుటుంబం నుంచి ఎంతో కష్టపడి 590 మార్కులు సాధించి మన పాఠశాలకు, మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన కోనేటి కావ్యశ్రీ కి మన మాచర్ల శాసనసభ్యులు గౌరవనీయులు జూలకంటి. బ్రహ్మానంద రెడ్డి గారు తన ప్రతిభను గుర్తించి ఈరోజు మాచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 50 వేల రూపాయలు కావ్య శ్రీ వారి అమ్మగారికి అందించినట్లు స్థానిక బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివ శేషిరెడ్డి గారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకున్న వారికి ప్రభుత్వపరంగా గాను, మన శాసనసభ్యులు వారి నుండి బహుమతి పొందడం గొప్ప గౌరవం. మీూా గారు కావ్య శ్రీ కి 50 వేల రూపాయలు ఇవ్వడం పట్ల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలునాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



## చదువుల తల్లి సావిత్రీ బాయ్ పూలే జయంతి వేడుకలు... -దళిత బహుజన ఫ్రంట్...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 03.చదువుల తల్లి సావిత్రీ బాయ్ పూలే ఆధునిక భావాలతో దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా బాలికల పాఠశాల స్థాపించి స్త్రీల విద్య, వికాసం కోసం కృషి చేసిన సామాజిక పరివర్తనోద్యమ నేత అని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ కుమార్ కొనియాడారు. కుల, పురుషాధిపత్య వ్యవస్థలకు వ్యతిరేకంగా తన భర్త మహాత్మ జ్యోతి రావు పూలే తో కలిసి దళిత బహుజనల విముక్తి కోసం 1851లో 18 విద్యాలయాలు , మూఢనమ్మకాలకు, అంటరాని తనానీకి వ్యతిరేకంగా సత్య సోదక్ సమాజ్ ఉద్యమాన్ని నడిపిన ధన్య జీవి అని వినయ్ కుమార్ ఆమె జీవిత విశేషాలు తెలియచేశారు.జనవరి 3 న శనివారం ఉదయం గుంటూరు డి. బి. ఫ్. కార్యాలయంలో సావిత్రీ బాయ్ పూలే 195 వ జయంతి వేడుకలను జిల్లా అధ్యక్షులు భూపతి సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ జయంతి కార్యక్రమంలో, వివిధ సంఘాల నేతలు పొందుగల ప్రకాష్, వాల్మీకి శ్రీనివాసరావు, డి . చంద్ర నాయక్,జాగు మారుతి కుమార్, పిల్లి రమేష్, మిక్కిలి సురేష్, షేక్ సత్తార్, పాలకాయల వెంకట్ , షేక్ నాగూర్ బాబు బి . చంద్ర శేఖర్ నాయక్ లు పాల్గొన్నారు

## శ్రీశ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న -కాగిత కృష్ణ ప్రసాద్



మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 03:పెడనలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి కాలినడకనవెళ్లి ప్రత్యేక పూజ నిర్వహించారు.



కార్యక్రమంలో పాల్గొన్నా పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అనంతరం పైడమ్మ తల్లి భక్తులు ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో కూటమ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహని మర్యాదపూర్వకంగా కలిసిన... జిల్లా ఎస్పీ వకుల్ జిందల్...



పెన్ పవర్, గుంటూరు, జనవరి, 03.లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీలో నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న 3వ ప్రపంచ తెలుగు మహా సభల ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారత దేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ హాజరయ్యారు.ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలసి, మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా , సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ , ఇతర ప్రముఖులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## 4వ తేదీన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్కాలర్ షిప్‌ల ప్రదానోత్సవం...




పెన్ పవర్,గుంటూరు, జనవరి, 03నేటి సమాజంలో ఉన్న ఆర్థిక సామాజిక అసమానతలను తగ్గించాలంటే విద్య ఒక్కటే మార్గమని, ఈ విద్యను బడుగు ,బలహీన వర్గాలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలతో పాటు సేవా సంస్థలు కూడా ముందుకు వస్తే సమాజాభివృద్ధి వేగం మరింతగా పుంజుకుంటుందని కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈ.వి.నారాయణ అన్నారు. స్థానిక బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశం మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2005లో మరో ముగ్గురు తో కలిసి తాను ప్రారంభించిన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఒక లక్ష రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డు డిపాజిట్ గాఉంచి దాని నుంచి వచ్చే వడ్డీని కుల మతాలకతీతంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ రావడం జరిగిందన్నారు. అలానే రెండు తెలుగు రాష్ట్రాల నుండి వస్తున్న ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఈ సంవత్సరం ఈనెల 4వ తేదీ ఆదివారం గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం ,వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్యపురంలోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో ఉదయం 09 గంటల నుండి జరిగే విద్యార్థినీ,విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టడంలో భాగంగా సుమారు 500 మంది విద్యార్థులకు దాదాపు 20 లక్షల రూపాయలు స్కాలర్ షిప్ లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు .ఈ విద్యార్థులు పదో తరగతి నుండిపిహెచ్ .డి వరకు తమ విద్యను కొనసాగిస్తున్నారని డాక్టర్ ఈ. వి .నారాయణ తెలిపారు.ఈ స్కాలర్ షిప్ ప్రదానోత్సవకార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, రాష్ట్ర రెవిన్యూ, స్టాంపులు & రిజిస్ట్రేషన్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ , పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ , సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొంటారన్నారు.




## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన. .జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా...



పెన్ పవర్, గుంటూరు, జనవరి, 03.గుంటూరు, లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీలో ఈ నెల 3,4, 5వ తేదీల్లో జరగనున్న 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు 5వ తేదీన హాజరు కానున్నారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి స్పిరిచువల్ సిటీలో జరుగుతున్న ఏర్పాట్లను ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఇతర పోలీస్ అధికారులతో కలసి పర్యటించి, జిల్లా ఎస్పీ పరిశీలించారు.స్పిరిచువల్ సిటీలో ఏర్పాటు చేసిన సభా వేదికను, సభా ప్రాంగణాన్ని, హెలిపాడ్ నిర్మాణాన్ని, వీవీఐపీరాకపోకల మార్గాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.సభలకు హాజరయ్యే ప్రముఖుల భద్రతను దృష్టిలో పెట్టుకొని,సభా వేదిక, సభా ప్రాంగణం,వీవీఐపీ మార్గాలు, హెలిప్యాడ్ మొదలగు ప్రదేశాల్లో క్షుణ్ణంగా భద్రతా తనిఖీలు చేపట్టాలని, అవసరమైన చోట భారీ కేడింగ్ ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ , ఎస్పీ , జిల్లా అదనపు ఎస్పీలు ఏటీవీ రవికుమార్, ఏ హనుమంతు (ఏఆర్), ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ , ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్, లాలాపేట సీఐ శివ ప్రసాద్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర ప్రదేశ్ ను పెట్టుబడుల ప్రదేశ్‌గా మార్చిన ఘనులు చంద్రబాబు,లోకేశ్

**: ప్రత్తిపాటినాడు రాష్ట్రం నుంచి పరిశ్రమలు, పెట్టుబడిదారులు పలాయనబాట పడితే... నేడు పరుగున వచ్చేందుకు పోటీ పడుతుండటం, ప్రగతిసాధకుడైన చంద్రబాబునాయుడి పాలనా దక్షతకు నిదర్శనం : ప్రత్తిపాటిప్రపంచం మెచ్చే చంద్రబాబు పాలనా సంస్కరణల్ని స్వాగతిస్తేనే రాష్ట్రంలో జగన్ కు.. వైసీపికి మనుగడ : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 03:చిలకలూరిపేట : నవ్యాంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల ప్రదేశ్ గా, సన్ రైజ్ స్టేట్ ను ఇన్వెస్ట్మెంట్స్, ఎంప్లాయ్ మెంట్ కు కేరాఫ్ గా మార్చిన ఘనత చంద్రబాబు, లోకేశ్ లదే. వారు ఇరువురి నిర్విరామ కృషి వల్లే ఏఐ టెక్నాలజీ, క్వాంటమ్ ఆవిష్కరణలతో పాటు, ఐటీ ఇతర రంగాల దేశియ పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ దేశంలో మేటిగా నిలిచింది. 9 నెలల్లో (2025 ఏప్రియల్ – డిసెంబర్) 25.3శాతం పెట్టుబడుల వాటా..జాతీయ పారిశ్రామిక అధ్యాయానికే గొప్ప మైలురాయని చెప్పొచ్చు. కేవలం 18 నెలల్లో రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగావకాశాలు రావడం విజనరీ నాయకుడి వినూత్న పాలనా సంస్కరణల ప్రతిఫలమే అనడం అతిశయోక్తి కాదు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, 25 ప్రధాన పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్, ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్సులు ప్రపంచ పారిశ్రామిక వేత్తల దృష్టిని ఏపీవైపు మళ్లేలా చేశాయి. నాడు రాష్ట్రం నుంచి పరిశ్రమలు, పెట్టుబడిదారులు పలాయనబాట



పడితే... నేడు పరుగున వచ్చేందుకు పోటీ పడుతుండటం, ప్రగతిసాధకుడైన చంద్రబాబునాయుడి పాలనా దక్షతకు నిదర్శనం నాడు బెదిరింపులు, కక్షసాధింపులు.. నేడు మనసుదోచే పాలసీలు.. సత్వర అనుమతులు ..పన్నురాయితీలువైసీపీ పాలనలో పారిశ్రామికవేత్తలకు బెదిరింపులు.. కక్షసాధింపులు..కమీషన్ల వేధింపులు ఎదురైతే, కూటమి ప్రభుత్వంలో పన్నురాయితీలు, మనసుదోచే పాలసీలు, ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్సులు వారిని ఏపీకి వెళ్లే దిశగా ప్రోత్సహిస్తున్నాయి. వచ్చిన ప్రతి పెట్టుబడికి కార్యరూపమిచ్చే దిశగా మంత్రి లోకేశ్ ప్రణాళికాబద్ధంగా పట్టుదలతో పనిచేస్తున్నారు. పెట్టుబడుల ఒప్పందం ఖరారైంది మొదలు తక్కువ ధరకే భూ కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టి, పారిశ్రామిక వేత్తల మనసు చూరగొంటున్నారు. ప్రభుత్వ పనితీరుతో అనతికాలంలోనే విశాఖ నగరం, డేటా..ఏఐ హబ్ గా, అమరావతి క్వాంటమ్ సిటీగా మారడం తథ్యం.. దాంతో సన్ రైజ్ స్టేట్ రూపురేఖలతో పాటు, ఇంటికో పారిశ్రామికవేత్త అన్న పాలకుల లక్ష్యం నెరవేరే సమయం దగ్గరలోనే ఉంది. రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడటమే తమ జన్మహక్కుగా భావిస్తూ ప్రతి అభివృద్ధికి కొర్రీలు, కుట్రలు, కోర్టుల్లో కేసులేయిస్తున్న జగన్.. వైసీపీ నేతలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలి, ఊరందరిదీ ఒకదారి అయితే.. ఉలిపికట్టెది మరోదారి అన్నతీరుగా కాకుండా.. ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తున్న చంద్రబాబు పాలనా సంస్కరణల్ని జగన్ అండ్ కో మనస్ఫూర్తిగా స్వాగతించాలి. అప్పుడే జగన్ కు, వైసీపీకి రాష్ట్రంలో, రాజకీయాల్లో మనుగడ." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.



## మల్లికార్జున ప్రింటింగ్ ప్రెస్ పిడుగురాళ్ల పొట్టి మూర్తి మల్లికార్జునరావు ధర్మపత్ని పార్వతి సహకారంతో అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

### -శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో

పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ ౩౦ వెంకటేష్ పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం నందు గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్న ప్రసాద భోజనాలకు ఈ వారం దాతలు పొట్టు మూర్తి భాస్కర నాగ గణేష్ పుట్టినరోజు సందర్భంగా, పొట్టు మూర్తి ఉమా లలిత నాగ దీపిక10.01.2026 పుట్టినరోజు సందర్భంగా 300 మందికి అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు పొట్టి మూర్తి మల్లికార్జునరావుధర్మపత్ని పార్వతి మల్లికార్జున ప్రింటింగ్ ప్రెస్ పిడుగురాళ్ల ఈ వారం దాతలుగా సహాయ సహకారాలు అందించారు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, బొగ్గరపు పార్వతి, ఊటుకూరి వాణి, గుండా మహేశ్వరి, సూరే ధనలక్ష్మి, పల్లా పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ, సముద్రాల పద్మ, యక్కల రమాదేవి, కాసుల కుమారి, తదితరులు పాల్గొన్నారు

## మారిషస్ దేశాధ్యక్షులు గౌరవ ధరంబీర్ గోకుల్ జిసిఎస్కే కి గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది

.మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 03: ఈ నెల 3 వ తేదీ నుంచి 8 తేదీ వరకు 6 రోజుల భారతదేశ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా గన్నవరం విమానాశ్రయానికి శనివారం సాయంత్రం కుటుంబ సమేతంగా చేరుకున్న మారిషస్ దేశాధ్యక్షులు గౌరవ ధరంబీర్ గోకుల్ జి సి ఎస్ కే రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మారిషస్ దేశాధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాన్వాయిలో గుంటూరుకు బయలుదేరారు. వారు ఈ నెల 4 వ తేదీన గుంటూరులో జరగనున్న 3 వ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో మారిషస్ హై కమిషన్ మొదటి కార్యదర్శి గీతాంజలి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఐ ఎస్ డబ్ల్యూ ఎస్ పి ఆరిఫ్ హాఫీజ్, జిల్లా పోలీసు అధికారి వి. విద్యాసాగర్ నాయుడు, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, విమానాశ్రయం డైరెక్టరు ఎం.ఎల్.కె రెడ్డి, టర్మినల్ ఆపరేషన్ ఇన్చార్జ్ అధికారి అంకిత్ జైస్వాల్, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరపున ప్రాంతీయ పాస్పోర్ట్ అధికారి ఎస్ విజయలక్ష్మి, ఉప పాస్పోర్ట్ అధికారి రామకృష్ణ, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, విమానాశ్రయం సి ఎస్ ఓ ధర్మేంద్ర, గన్నవరం డిఎస్పి శ్రీనివాసరావు, గన్నవరం తహసిల్దార్ శివయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.



## గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు 3వ దశ శంకుస్థాపన భారీ బైక్ ర్యాలీ..

### -ఎమ్మెల్యే గళ్ళా మాధవి...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 03.గుంటూరు నగర అభివృద్ధిలో కీలకమైన ఇన్నర్ రింగ్ రోడ్డు 3వ దశ శంకుస్థాపన కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డు 3వ దశ పూర్తయితే గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. పల్నాడు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు గుంటూరు నగరంలోకి ప్రవేశించకుండా నేరుగా వెళ్లేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దీని ద్వారా నగరవాసులకు ప్రయాణ ఇబ్బందులు తగ్గడమే కాకుండా, కాలుష్యం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు నిలిచిపోయిందని, భూసేకరణ సమస్యలు, నిధుల లేమితో పనులు ముందుకు సాగలేదని విమర్శించారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కీలక ప్రాజెక్టుకు మళ్లీ జీవం పోసిందని తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు 3వ దశ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గుంటూరు అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. గుంటూరు నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన ఈ ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు పూర్తయితే, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.



## ప్రభుత్వ ఆదేశాలను తుంగలోకి తొక్కి పెడన మండలం బల్లిపర్ర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జనసేన పార్టీ సింబల్ తో గ్లాసులు పంచిన వ్యక్తులు పై చర్యలు తీసుకోవాలి

### -ఎస్ఎఫ్ఐభారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 03: ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎలాంటి రాజకీయ పార్టీ జండాలు కానీ పార్టీ గుర్తులుగాని ప్రదర్శించకూడదని అలా ప్రవర్తించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ జిల్లా విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చింది కానీ కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ ఆ పార్టీకి సంబంధించిన వ్యక్తులు మాత్రం ఆదేశాలను పాటించకుండా ప్రభుత్వ పాఠశాలలో జనసేన పార్టీ గుర్తులు ఉన్న గ్లాసులు విద్యార్థులకు పంచడం పై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి ప్రభుత్వ ఆదేశాలను ప్రభుత్వ భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ పాటించదా వారికి ఒక ప్రత్యేక అనుమతులు ఇచ్చారా అని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను నేను డిమాండ్ చేస్తున్నాం.ఎప్పటికైనా పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు రాజకీయ పార్టీల గుర్తుల సంబంధించిన గ్లాసులను పంచారో పంచిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వారికి సహకరించిన విద్యాశాఖ అధికారులను పాఠశాల ప్రధానోపాధ్యాయుల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారుల డిమాండ్ చేస్తున్నాం ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం గానీ విద్యాశాఖ అధికారులు కానీ ఎలాంటి రాజకీయ పార్టీలు వాటి సంబంధించిన గుర్తులు వివిధ సంఘాలు వాటికి సంబంధించిన జండాలు ప్రదర్శించకూడదని చెబుతూనే ఇదే కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్స్ మీటింగ్ అని చెప్పి విచ్చలవిడిగా విద్యాసంస్థల్లో రాజకీయ పార్టీ జండాలు వాటికి సంబంధించిన పోస్టర్లు అతికించి ఆ పార్టీకి సంబంధించిన ఇతర వ్యక్తులు పాఠశాల ఆవరణలో ప్రవేశించి రాజకీయులు మాట్లాడినప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు మూసుకుపోయినాయా చెవులు వినపడతలేద అని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. విద్యాసంస్థల్లో ప్రజాప్రతినిధులు వెళ్ళటానికి తప్పులేదు గాని ఎలాంటి అధికారం లేని పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఏ విధంగా పాఠశాలలో కి వెళతారని విద్యార్థులకు సంబంధించిన రాజకీయ ఉపన్యాసం ఏవిధంగా మాట్లాడతారని వాటికి విద్యాశాఖ అధికారులు సాకారం ఎందుకు అందిస్తున్నారని పార్టీ సింబల్ జండాలు ఎందుకు ప్రదర్శిస్తున్నారు పోస్టర్లు ఎందుకు కడుతున్నారని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ




అధికారులను ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.విద్యార్థుల సమస్యలపై మాట్లాడుతున్న విద్యార్థుల నాయకులను అడ్డుకోవాలని విద్యా సంస్థలలోకి రానీయాకూడదని కూటమి ప్రభావితం తీసుకొచ్చిన ఈ జీవో రద్దు చేయాలని ఇప్పటికైనా విద్యార్థుల హక్కులపై వారి సమస్యలపై పోరాడుతున్న విద్యార్థి సంఘాలను అనుమతించాలని ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారిని కోరడం జరుగుతుంది ఇప్పటికైనా స్పందించి ఏదైతే విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలు రాకూడదని చెప్పారు దాని వెనక తీసుకుని విద్యార్థుల హక్కులను విద్యార్థి సంఘాల న్యాయపరమైన కోరిక తీర్చాలని కోరుచున్నాము.

## జర్నలిస్టుల సంక్షేమానికి జిల్లా ప్రెస్ క్లబ్ విశేష కృషి




పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 3: జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ విశేష కృషి చేయడం శుభ పరిమాణం అని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ మూడవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని ది తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ సభకు ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, డిఎంహెచ్ఓ విజయమ్మ, ఆ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు తెలియజేసేది జర్నలిస్టులని వారికి సమాజంలో ఎంతో ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ కల్పించాలన్నారు. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరుల సంక్షేమానికి కృషి చేయడం సంతోషం అన్నారు. మీడియా రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పాటు అనంతరం ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసి మీడియా మిత్రులకు చేదోడుగా నిలవడం గొప్ప విషయమని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులకు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రమాద బీమా 10 లక్షల పాలసీ,విజయ హాస్పిటల్, శంకర్ హైకేర్ ఆధ్వర్యంలో వైద్య సదుపాయాలు కల్పించడం మంచి కార్యక్రమం అన్నారు. మీడియా మిత్రులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని సమాజంలో మంచి చేయడం కోసం మీడియా మిత్రులు మరింత ముందుకు నడవాలి అన్నారు. విజయ హాస్పిటల్ ప్రతినిధి మనోజ్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులకు తమ వంతు వైద్య సేవలు అందించేందుకు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అవకాశం కల్పించిందని మీడియా మిత్రులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య సేవలను అందిస్తామని వివరించారు. శంకర్ కంటి వైద్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మీడియా మిత్రులకు ఏదైనా కంటి సమస్య వస్తే తమ వైద్యశాలలో ఉచిత సేవలు అందించడంతో పాటు, కంటికి ఆపరేషన్ చేయవలసిన పరిస్థితి వస్తే తమ వైద్యశాల సహకారంతో ఉచితంగా ఆపరేషన్ చేసి కంటి చూపుకు సమస్య లేకుండా



చేస్తామన్నారు. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ మీడియా మిత్రుల సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యులకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా పాలసీ కట్టించామన్నారు. వివిధ వైద్యశాలలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేశామని వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా చేయండి.....

### -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం (పెన్ పవర్ ) జనవరి 3: ఈనెల 5 వ తేదీ నుండి 11వ తేదీ వరకు నగరంలోని చింతగుంటపాలెంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ యోగాసభ మచిలీపట్నం శాఖ చింతగుంటపాలెం దివ్య యోగ మందిర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత యోగా శిక్షణ, చికిత్స శిబిరం పై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు అవయవాలు ఉన్నంతవరకు యోగాసనాలు వేయాలని, ప్రాణాలు ఉన్నంతవరకు ప్రాణాయామం చేయాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిళ్లను తట్టుకునేందుకు మానసికంగా ఆధ్యాత్మికంగా ప్రశాంతంగా ఉండేందుకు యోగా ఎంతగానో తోడ్పడుతుందన్నారు. యోగ సాధన తో ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఈ ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం ఉదయం 5:30 గంటల నుండి 8 గంటల వరకు ఉత్తర భారత్ నుండి విచ్చేయుచున్న యోగా నిష్ణాతులు, నిపుణులచే నిర్వహించబడుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం ఏపీ యోగసభ మచిలీపట్నం శాఖ ప్రధాన కార్యదర్శి, యోగా




గురువులు మాట్లాడుతూ యోగా గురువులు శ్రీ ములకరాజ్ జి మహారాజు వారి 127 వ జయంతి మహోత్సవములు పురస్కరించుకొని ఉత్తరాది నుండి వస్తున్న కార్యనిర్వాహక యోగాచారిణి దమయంతిజీ వారి సమక్షంలో ఈనెల 5 వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉచిత యోగా శిక్షణ చికిత్స శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.నిగూఢమైన అతి రహస్యమైన యోగా శాస్త్రమును బోధించి యోగ ప్రక్రియలను నేర్పించి లోక కళ్యాణార్థం ఆవిర్భవించిన మహాప్రభువు శ్రీరామలాల్ జి పరమ కృపకు పాత్రులైన వారు శ్రీ ములక్ రాజు జి మహారాజ్ వారన్నారు. శ్రీ ములకరాజ్ జీ వారు శ్రీరాంలాల్ ప్రభుజి వారి యోగ పరంపరలో యావత్ భక్తులందరికీ శిక్షణ ఇచ్చి తద్వారా శారీరక రుగ్మతలను పోగొట్టి మంచి ధ్యానస్థితిని ప్రసాదించినారన్నారు. ఈ ఉచిత యోగా శిక్షణ శిబిరంలో 5 వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం ఐదున్నర నుండి 8 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు మందులు లేకుండా యోగ చికిత్స ద్వారా రక్తపోటు, మధుమేహం, సయాటికా నొప్పులు, కీళ్ల నొప్పులు ఆస్తమా నరముల బలహీనత, అధిక బరువు తదితర అనేక వ్యాధులను ప్రాణాయామములు యోగాసనములు ద్వారా నివారించేందుకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్త్రీలు, పురుషులకు ప్రత్యేకంగా యోగ శిక్షణ తో పాటు చికిత్స చేస్తారన్నారు.మహిళలకు ప్రత్యేకంగా మహిళల శిక్షణ ఇవ్వబడుతుందన్నారు ఈనెల 11వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు తిలక ధారణ, 10 గంటలకు పురవీధులలో శోభాయాత్ర, అనంతరం మధ్యాహ్నం 1:30 గంటలకు భోజన ప్రసాద వినియోగం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు జి గురునాథ్ బాబు, మద్దాల చింతయ్య, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, యోగ సభ్యులు ఆర్ దుర్గాప్రసాద్, జగన్మోహన్రావు పాల్గొన్నారు.

# పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమే..

**విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి..2026 పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో ---- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ...**

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 03:నిర్దిష్ట ప్రణాళికతో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగర పరిధిలోని కృష్ణా విశ్వవిద్యాలయంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన మార్చ్ 2026 పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. దీనికోసం ప్రతి పాఠశాలకు ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామని, వారు వారికి కేటాయించిన పాఠశాలను సందర్శించి, పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి అని సూచించారు.




ముఖ్యంగా ప్రతి అధికారి, వారి పాఠశాలలో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి జాబితా తయారు చేయాలని, వారు ఏఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో సంబంధిత తరగతి ఉపాధ్యాయుల సహకారంతో తెలుసుకుని, దాని ప్రకారం ఆ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేవలం స్లిప్ టెస్ట్ లు మాత్రం పెట్టడమే కాకుండా ఆ విద్యార్థి చదువులో వెనుక పడటంలో ఉన్న ప్రతికూల కారకాలు తెలుసుకోవాలని, ముఖ్యంగా కుటుంబ పరంగా విద్యార్థిని ఏమైనా



కలవరపెట్టే అంశాలు ఉన్నా వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, అవసరమైతే పరీక్షాకాలం సమయంలో అటువంటి విద్యార్థులను బంధువుల గృహాల్లో ఉంచే విధంగా చూడాలన్నారు. తద్వారా ఆహ్లాదకర వాతావరణం కల్పించడం ద్వారా విద్యార్థులు ప్రశాంతంగా చదివి ఉత్తీర్ణత పొందుతారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో జనసేన పార్టీ నాయకుల ఆకస్మిక తనిఖీలు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి జనవరి 3: కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్. జిలాని ఆదేశానుసారం జనసేన పార్టీ నాయకుల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు భక్తులకు అందిస్తున్న అన్ని శాఖల ప్రసాదం, నిత్య అన్నదానం, పారిశుధ్య సౌకర్యాలు (మరుగుదొడ్లు), మంచినీటి వసతులు, జనసేన పార్టీ నాయకులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు తమకు అత్యంత ప్రాధాన్యత అని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట జనసేన పార్టీ అధికార ప్రతినిధి షేక్. అద్రూఫ్, జనసేన నాయకులు ఆర్ కే. యాదవ్, చెన్నూపల్లి సాంబ, మిరియాల సోము (అడ్వకేట్), క్రిష్ణంశెట్టి ఏడుకొండలు,షేక్ ఖాజావలి , గురజాల వాసు, పసుపులేటి పార్థసారధి, ఎ. హనుమంత్ రావు, షేక్ బాషా, శ్రీకాంత్, జడా నాని, వీర మహిళలు, అంబటి రేణుక, జడా శ్రావణి మొదలగువారు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి జనవరి 3: పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక రావిపాడు రోడ్డులోని, గవర్నమెంట్ బిసి గర్ల్స్ హాస్టల్ నందు శనివారం నాడు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు మరియు ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే సేవలు దేశంలో,విద్యవిప్లవ క్రాంతి సావిత్రిబాయి పూలే వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణం అన్నారు. 1831 జనవరి 3వ తేదీ మహారాష్ట్ర నయాగావులో జన్మించి తొమ్మిది ఏళ్ళ వయసులో 11 ఏళ్ల వయసు ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే తో వివాహం జరిగి ఆమె భర్త దగ్గర విద్య నేర్చుకొని తానే స్వయంగా అనేక బాలికల పాఠశాలలు నిర్వహిందన్నారు. మహిళలు చదువుకోవాలని సుమారు 52 పాఠశాలల పైగా స్థాపించి, సావిత్రిబాయి స్నేహితురాలు ఫాతిమా ఉపాధ్యాయురాలు సహకారంతో సమాజంలో అనేక అవమానాలు ఎదుర్కొని బాల్య వివాహాలు నిషేధం మరియు సతీసహగమనాన్ని అడ్డుకొని, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిచిపోయారని కొరియాడినారు, ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు మాట్లాడుతూ, కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే. మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం అన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢనమ్మకాలను నిర్మూలన రూపుమాపటం, వితంతు పునర్వివాహం కోసం శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం పల్నాడు జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఏ. మణికుమారీ,




బిల్లాకంటి శ్రీనివాసరావు ముదిరాజ్ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు, బిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు అమ రోజు, బిసిమహిళ నాయకులు మరియు మాజీ కౌన్సిలర్ కదం జ్యోతి, జన జాగృతి మండల అధ్యక్షులు విడతల రమాదేవి, యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు, రొంపిచర్ల మండల అధ్యక్షులు గాలి సాంబశివరావు, మరియు నరసరావుపేట టిడిపిబీసీ మండల అధ్యక్షులు నాయకులు దాసరి నరసింహారావు మరియు రజక సంఘ నాయకులు వి. శ్రీరాములు బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం ఆఫీస్ ఇంచార్జ్ బత్తుల రాజశేఖర్ మరియు గార్లపాటి ప్రసన్నకుమార్, తన్నీరు వెంకటేశ్వర్లు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు వై జంక్షన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి జనవరి 3:
పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని ఉప్పలపాడు వై జంక్షన్ సమీపంలో శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మీకు కావాలంటేమరింత సంక్షిప్తంగా (బ్రేకింగ్ ఫ్లాష్ న్యూస్ స్టైల్)పోలీసుల కోట్‌తోటీవీ స్క్రోల్‌కు అనువుగాకూడా తయారు చేసి ఇస్తాను. చెప్పండి.




# తుర్లపాడులో డ్రోన్ ద్వారా పురుగు మందు పిచికారి ప్రదర్శన

..చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 03:ఎడ్లపాడు: మండలం తుర్లపాడు గ్రామ పరిధిలో రైతు ఈదర వీర శంకరరావు మొక్కజొన్న పొలంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా పురుగుమందు పిచికారీ విధానంపై ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు డ్రోన్ సాంకేతికత ఉపయోగాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ. హరిప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. తాజా పరిశోధనల ఫలితంగా రైతులకు అనుకూలమైన యంత్ర పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. డ్రోన్ల వినియోగంతో పురుగుమందులు, నీటిలో కరిగే ఎరువుల పిచికారీ సులభంగా చేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా మొక్కజొన్న, కంది, వరి దమ్ము చేసిన పొలాల్లో చేతితో పిచికారీ చేయడం కష్టమైపోతుందని, డ్రోన్లు ఈ సమస్యను సమర్థంగా పరిష్కరిస్తాయని చెప్పారు. డ్రోన్ పిచికారీ పద్ధతి తక్కువ వ్యయంతో పాటు సుమారు 90 శాతం నీరు, 95 శాతం సమయం ఆదా చేస్తుందని హరిప్రసాద్ వివరించారు. డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం వల్ల మొక్క అంతా సమానంగా తడవడం ద్వారా పురుగుమందుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం మండలంలో రైతులకు సబ్సిడీపై మూడు డ్రోన్లు అందజేసినట్లు తెలిపారు. డ్రోన్ ఆపరేషన్ చేయాలంటే తగిన శిక్షణ అవసరమని, రైతులు శిక్షణ పొంది ఈ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు ఈదర వీర శంకరరావు, ప్రగతి కిసాన్ డ్రోన్ గ్రూపు సభ్యులు, సొలస డ్రోన్ పైలెట్ కుంభ వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు విజయలక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు





## చిలకలూరిపేట రూరల్ పరిధిలో భార్య హత్య భర్త అరెస్ట్.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 03:చిలకలూరిపేట : మండల పరిధిలోని వేలూరు గ్రామంలో గృహ హింసా నేపథ్యంలో చోటుచేసుకున్న మహిళ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, గత 29-12-2025వ తేదీ అర్థరాత్రి సుమారు 1 గంట సమయంలో అల్లాడి పుష్ప (భార్య) తన ఇంటిలో నిద్రిస్తుండగా, భర్త సల్మాన్ రాజు అనుమానంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకొని ఇంటిలో ఉన్న రోకలి బండతో భార్యపై తీవ్రంగా దాడి చేశాడు. ఈ దాడిలో పుష్పకు తలపై తీవ్ర గాయాలు కాగా, స్థానికులు ఆమెను చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ 30-12-2025 న పుష్పమరణించింది. ఈ సంఘటనపై బాధితురాలి తల్లి మంచాల సారమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, గమనించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ముద్దాయిని గుర్తించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట రూరల్ సి.ఐ. బి. సుబ్బానాయుడు నాయకత్వంలో పోలీసులు నిందితుడైన అల్లాడి సల్మాన్ రాజు ను శనివారం 03-01-2026 అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు



## మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పార్కుల అభివృద్ధి చర్యలు ప్రారంభం..

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 03:చిలకలూరిపేట : పట్టణంలోని 12వ వార్డు తూర్పు మాలపల్లిలో ఉన్న చిన్న పార్క్ నీరు ఉపయోగంగా మారడంతో,అది ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు ఆదేశాలు అందుకున్నారు. ఈ ఆదేశాలను శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే చంద్రమౌళి పెద్ద పార్క్‌లో ప్రజల సౌకర్యార్థం వాష్ రూమ్లను ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతంలోని డ్రైనేజ్ మరియు రోడ్ల పరిస్థితిని పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫ్ఫాని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు పార్కుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చైర్మన్ రఫ్ఫాని పేర్కొన్నారు.



## జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సమదుస్తుల పంపిణి

కావలి, పెన్ పవర్,;నూతన సంవత్సరం మరియు సావిత్రిబాయి పూలే జయంతిలను పురస్కరించుకొని జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కావలి మండలంలోని పలు గిరిజన ప్రాథమిక పాఠశాలలలో నూతన సమదుస్తులను పంపిణి చేశారు. ఒక అజ్ఞాతదాత 500 జతల యూనిఫామ్ సమకూర్చగా శనివారం 150 మంది గిరిజన విద్యార్థులకు అందజేశారు. కావలి మండలంలోని మన్నంగిదిన్నె, మార్కండేయపురం, రాముడుపాలెం, ఇందిరానగర్, అడవిలక్ష్మిపురం,పేపాలవారిపాలెం, గుడ్లూరు మండలం తెట్టు గిరిజన ప్రాథమిక పాఠశాలలలో 150 జతల యూనిఫామ్ అందజేసినట్లు కావలి జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్, కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ తెలిపారు. మిగతా దుస్తులు సోమవారం అందజేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, రెడ్ క్రాస్ యోగ కేంద్రం కన్వీనర్ సోమశిల స్వర్ణలత, రెడ్ క్రాస్ వాలంటీర్లు యోగనంద, రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.




## మారిషస్ అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 03.గుంటూరు, లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మిడాల నగర్ శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ సిటీలో ఆంధ్ర సారస్వత పరిషత్తు వారు నేటి నుండి మూడు రోజుల(3,4,5వ తేదీలు) పాటు నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొనడానికి మారిషస్ అధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్ సతీసమేతంగా ఈ రోజు సాయంత్రం గుంటూరు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన రాకను పురస్కరించుకుని ఐటీసీ వెల్కమ్ హోటల్ వద్ద జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మారిషన్ దేశాధ్యక్షుల వారికి, మొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా కూడా పాల్గొన్నారు. గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరపున ఘనమైన పోలీస్ గౌరవ వందనం కూడా సమర్పించారు. ఐటీసీ వెల్కమ్ హోటల్ వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) హనుమంతు, ఆర్ డి ఓ శ్రీనివాసరావు , ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు , వెస్ట్ డిఎస్పీ అరవింద్ , ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం శ్రీనివాస్ , ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ , ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## చిలకలూరిపేటలో వాటర్ ప్లాంట్లపై మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 03:చిలకలూరిపేట : పట్టణ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందేలా మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు శనివారం వాటర్ ప్లాంట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాటర్ ప్లాంట్లలో నీటి ఫిల్టరింగ్ విధానం, డ్రమ్‌ల శుభ్రత, ప్యాకింగ్ పద్ధతులను కమిషనర్ సమీక్షించారు. తనిఖీల్లో పలు లోపాలు గుర్తించగా, సంబంధిత యాజమాన్యాలకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అధికారులు, స్థానికుల సమక్షంలో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. లైసెన్స్‌లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలను కఠినంగా పాటించాలని కమిషనర్ సూచించారు. అనధికారంగా నడుస్తున్న వాటర్ ప్లాంట్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ చర్యలతో పట్టణ ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందే అవకాశాలు మరింత మెరుగవుతాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ రెగ్యులర్ తనిఖీలు కొనసాగిస్తామని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు.



# నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు...

## మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్...

పెన్ పవర్,గుంటూరు, జనవరి 3 : నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడతామని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. శనివారం శిల్పారామం జంక్షన్ దగ్గర రూ.48 కోట్లతో చేపట్టనున్న ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్ 3 పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. రెడ్డిపాలెం జంక్షన్ చిల్లీస్ దాబా సెంటర్లలో 41, 46, 47, 48 డివిజన్ల పరిధిలో ఇటీవల రూ.69.59 కోట్లతో చేపట్టిన 219 అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగర అభివృద్ధి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బి.ఆర్ స్టేడియంతో పాటు పలు అభివృద్ధి పనులకు డి.పి.ఆర్ లు తయారు చేయిస్తామని చెప్పారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ పురపాలక సంఘాల్లో వస్తున్న ఆదాయం అచ్చటనే ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. రూ.8,500 కోట్లు అమృత్ 2.0 లో మంజూరు కాగా, రూ.650 కోట్లు గుంటూరుకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. దేశానికి వచ్చిన పెట్టుబడులలో 25 శాతం పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చిందన్నారు. పరిశ్రమలు వస్తె యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. గతంలో రూ.5,350 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, అయితే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ నిధులు మంజూరు చేయకపోవడంతో నిధులు విడుదల నిలిచిపోయిందన్నారు. ముఖ్యమంత్రి మళ్ళీ కేంద్రంతో మాట్లాడి నిధులు తిరిగి విడుదల చేయించారని తెలిపారు. రాష్ట్రంలో రూ.5 వేలు కోట్లను డ్రైన్ లకు మంజూరు చేశామున్నారు. ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన నీరు, వ్యర్థ పదార్థాలు నిర్వహణ, మురుగు నీరు యాజమాన్యం అవసరమన్నారు. ఇవన్నీ గతంలో నిర్వీర్యం అయిందన్నారు. శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఆరు సంవత్సరాలు సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తిరిగి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కల సాకారం అయిందన్నారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ రూ.625 కోట్లు అమృత్ క్రింద గుంటూరు నగర అభివృద్ధికి నిధులు మంత్రి విడుదల చేయించాలన్నారు. నగరంలో ఐదు ఫ్లై ఓవర్ లు ఉన్నాయని, వీటిలో మూడు ఫ్లై ఓవర్ లకు కేంద్ర మంత్రి చర్యలు తీసుకున్నారని చెప్పారు. రూ.48 కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతాయన్నారు. విజయవాడ, అమరావతి వెళ్ళుటకు రహదారి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత ఆరు నెలల కాలంలో రూ.550 కోట్లులో రూ.3 వందల కోట్లు ఖర్చు చేశామన్నారు. శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి నాయకత్వంలో అభివృద్ధికి అడుగులు పడుతుందన్నారు. మంచి విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాగు నీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విధానానికి పురపాలక శాఖ మంత్రి సహకారం మరువలేనిది అన్నారు. శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందుకు పురపాలక శాఖ మంత్రి సహకారం మరువలేనిది అన్నారు. అభివృద్ధిని ప్రేరేపించడంలో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు పాత్ర మరువ లేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు., కాల వెంకటేశ్వర రావు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, డైరెక్టర్ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## క్యాలెండర్ ఆవిష్కరణ

కందుకూరు,పెన్ పవర్,ABRSM 2026 క్యాలెండర్ విడుదల చేసిన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ & కరెస్పాండంట్ డాక్టర్ విజయ శ్రీనివాస్, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ దేశావ్యాప్తంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ సంస్థలలో ఉపాధ్యాయుల కోసం వారి సంక్షేమం కొరకు పని చేసే సంస్థ, ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ల ాాదీ=ాావీ ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ ముప్పా లక్ష్మణ రావు అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రొఫెసర్ ఆషా మాధవి పాల్గొన్నారు.

## ఎస్ ఐ జి.సుబ్బారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్యక్షులు వెలిచర్ల ప్రభాకర్ రావు

ఉలవపాడు,పెన్ పవర్, జనవరి :-03ఉలవపాడు మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ తరుపున ఉలవపాడు మండల ఎస్ ఐ జి. సుబ్బారావు ని కలసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం శాలువాతో సన్మానించి పూల బొకే అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీలర్స్ అసోసియేషన్ ఆధ్యక్షులు వెలిచర్ల ప్రభాకరావు, సయ్యద్ షాజహాన్, కోసూరి శ్రీ రాములు, మర్రిబోయిన శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



## గుడ్లూరులో పారిశుద్ధ కార్మికులకు దుప్పట్లు చేతి గ్లౌజులు పంపిణీ



గుడ్లూరు పెన్ పవర్, గుడ్లూరు మండల కేంద్రంలో నేత్రపురి శ్రీరామ సేవక్ అధ్యక్షతన సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధాత యశస్విని జొన్నలగడ్డ సహకారంతో ప్రతిరోజు వేకువజామున చలిని కూడా లెక్కచేయకుండా రోడ్లను శుభ్రం చేస్తూ ఉండే పారిశుద్ధ్య కార్మికులకు సహాయపడాలనే సదుద్దేశంతో రగ్గులను, చేతి గ్లౌజులను పంపిణీ చేయడం జరిగినది. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆలోచించి నిరాశ్రయులకు సహాయం చేయాలని సంకల్పంతో సనాతన పౌండేషన్ పనిచేస్తుందని ఇటువంటి కార్యక్రమానికి సహకరించి ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు పోతున్న యశస్విని జొన్నలగడ్డ కి సనాతన ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సనాతన పౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి. నారాయణరావు, గుడ్లూరు మండల కన్వీనర్, నేత్రపురి శ్రీరామసేవక్ నిర్వాహకులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, మరియు ఎయిర్టెల్ చిన్న, ఇన్నమూరి గరటయ్య, గుడ్లూరు పంచాయతీ కార్యదర్శి నరేష్ , స్కందపురి జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుర్రం ఆదినారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు..



## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన తహసీల్దార్ బాలకిషోర్



గుడ్లూరు, పెన్ పవర్,:ప్రభుత్వ ఆదేశానుసారం జనవరి 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు జరుగనున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిమిత్తం, మండలంలోని పలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బాలకిషోర్ తెలిపారు. షెడ్యూల్లో తెలిపిన వివరాలు ప్రకారం ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. రెండోరోజు వెంకంపేట గ్రామంలో మొత్తం 372 పాస్ పుస్తకములు వచ్చినవి అందులో అన్ని కరెక్ట్ గా ఉన్నవి, 293 , కొన్ని తప్పులు ఉన్నవి 79, కరెక్ట్ గా ఉన్నవి సంబంధిత రైతులకు పంపిణీ చేసారు.9వ తేదీ వరకు పంచాయతీలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదస్సులు ఉపయోగించుకుని, పాత పట్టాదారు పాసుపుస్తకాలు సదస్సులలో ఇచ్చేసి, కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దారకానిపాడు పిఎసిఎస్ చైర్మన్ నరాల మాలకొండా రెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జున ,ఆర్ ఐ అశోక్ రెడ్డి, విఆర్ఓ జాకిర్, ఏఓ రవికుమార్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు

## ఇంటూరి సందీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి హరిబాబు



ఉలవపాడు, పెన్ పవర్, జనవరి:-03కందుకూరి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు ఇంటూరి సందీప్ కి జన్మదిన శుభాకాంక్షలు ఈ జన్మదిన వేడుకలలో భాగంగా నేడు జరుగు ఉచిత కంటి వైద్య శిబిరన్ని కందుకూరు నియోజకవర్గ చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ఇంటూరి సందీప్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా ఆత్మకూరు మండలం కుమ్మరపాలెం గ్రామా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి హరిబాబు.




## ఎస్ టి యూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు పెన్ పవర్,: స్టేట్ టీచర్స్ యూనియన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో యూనియన్ కందుకూరు జోన్ కన్వీనర్ గద్దగుంట వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు, సభ్యులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ ఎగ్జామ్ నుండి మినహాయించేలా, మరియు సి పి ఎస్ రద్దు చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నాయకులు ఎమ్మెల్యేని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, యూనియన్ నాయకులకు సభ్యులకు నూతన సంవత్సర మరియు శుభా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చేతల వెంకటేశ్వర్లు గవిని శివశంకర్, నాయకులు మేకల మోహన్ రావు, పతకమూ కిష్టయ్య, మల్లికార్జునరావు,జాన్ , కొనిజేటి శ్రీనివాసరావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## సందీప్ జన్మదినం సందర్భంగావిద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ప్యాడ్లు పంపిణీ



కందుకూరు, పెన్ పవర్,:కందుకూరు పట్టణం సుల్తాన్ మొహిద్దిన్ నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శనివారం వార్డు తెలుగుదేశం నాయకులు వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఇంటూరి సందీప్ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్, పెన్సిల్స్, నోట్ బుక్స్ మరియు స్వీట్స్ పంచడం జరిగింది ఈ సందర్భంగా సందీప్ కి విశేష్ తెలియజేస్తూ కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు ఆల్ భాష, ఉత్తమ కార్యకర్త ఎన్ మాల్యాద్రి, మాజీ వార్డ్ అధ్యక్షుడు సుధా, మరియు సత్యం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తనయుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

కందుకూరు, పెన్ పవర్, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ ఆదివారం కందుకూరు పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది.కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది.ప్రముఖ కంటి హాస్పిటల్ గుంటూరు పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని, పెదకాకాని ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు చేయిస్తారు.కావున కంటి జబ్బులతో బాధపడేవారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరుతున్నారు.

## అమ్మ న్యూస్ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, పెన్ పవర్,:అమ్మ న్యూస్ యూట్యూబ్ ఛానల్ కు సంబంధించిన (2026) నూతన సంవత్సర క్యాలండర్ ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు.యూట్యూబ్ లో క్షణాల్లో వార్తలను ప్రజలకి చేరవేస్తూ..నిష్పక్ష పాతంగా,నిజం నిర్భయంగా తన వంతు బాధ్యతతో సోషల్ మీడియా లో గుర్తింపు పొందిన అమ్మ న్యూస్ యూట్యూబ్ ఛానెల్ ను,అలాగే ఛానెల్ నిర్వాహకులు ప్రభాకర్ ను అభినందించారు.కార్యక్రమంలో మీడియా మిత్రులు నాగరాజు,రాము, ఆనంద్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్న విషయాన్ని వాట్సాప్ స్టేటస్‌లో షేర్ చేస్తున్నారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉదయం లేవగానే పలకరించే కాఫీ కప్పు దగ్గర మొదలుపెట్టి.. రాత్రి పడుకునే ముందు చూసే వెన్నెల దాకా, ప్రతి చిన్న విషయాన్ని వాట్సాప్ స్టేటస్‌లో పెట్టడం ఇప్పుడు ఒక ట్రెండ్‌గా మారింది. కొందరైతే ఏకంగా తమ వ్యక్తిగత గొడవలు, సంతోషాలు, చివరకు బాధను కూడా స్టేటస్‌ల రూపంలో ప్రపంచానికి చెప్పేస్తున్నారు. ఎప్పుడు లేచాం, ఎక్కడికి వెళుతున్నాం, ఏం ధరించాం, ఆఫీసులో జరిగే టింగ్స్ దగ్గర నుంచి ఇంట్లో చేసే వంటకాలు, చిన్న చిన్న పనుల వరకు ప్రతి దానిని వాట్సాప్ స్టేటస్‌లో పెట్టేస్తుంటారు చాలా మంది. ప్రతి విషయాన్ని అందులో పెట్టడం ప్రస్తుత కాలంలో ట్రెండ్‌గా చాలా మంది ఫీల్ అవుతుంటారు. అయితే, ఇలా ప్రతి విషయాన్ని ఇతరులతో పంచుకోవడం వెనుక ఒక బలమైన మానసిక కారణం ఉందని నిపుణులు చెబుతున్నారు. అసలు మనుషులు ఎందుకు ఇలా ప్రతిదీ పోస్ట్ చేయడానికి ఇష్టపడుతున్నారో తెలిస్తే ఆశ్చర్యపోతారు. సోషల్ డియా యుగంలో మనిషికి తోటివారి నుంచి లభించే 'గుర్తింపు' ఒక వ్యసనంలా మారింది. ఏదైనా పోస్ట్ చేసినప్పుడు దానికి వచ్చే రిప్లైలు, వ్యూస్ చూసి మన మెదడులో డొపమైన్ అనే రసాయనం విడుదలవుతుంది. ఇది మనకు ఒక రకమైన తక్షణ సంతోషాన్ని ఇస్తుంది. అందుకే చాలామంది తాము ఎంత సంతోషంగా ఉన్నామో లేదా ఎంత బాధలో ఉన్నామో ఇతరులు చూడాలని, దానిపై స్పందించాలని కోరుకుంటారు. ఈ అటెన్షన్ సీకింగ్ ప్రవర్తనే అతిగా పోస్ట్ చేయడానికి ప్రధాన కారణం. చాలామంది తమ మనసులోని భావాలను నేరుగా పంచుకోవడానికి సరైన వ్యక్తులు లేనప్పుడు వాట్సాప్‌ను ఒక వేదికగా ఎంచుకుంటారు. తమ బాధను ఒక స్టేటస్‌గా పెట్టడం వల్ల ఎవరో ఒకరు "ఏమైంది?" అని అడుగుతారనే చిన్న ఆశ వారిలో ఉంటుంది. అంటే, తమ ఒంటరితనాన్ని పోగొట్టుకోవడానికి ఇదొక డిజిటల్ ప్రయత్నం అన్నమాట. అయితే, ఈ అలవాటు మెల్లమెల్లగా మనశ్శాంతిని దూరం చేస్తుంది. ఇతరులు చూడలేదనో లేదా ఆశించిన స్పందన రాలేదనో మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. ప్రతి విషయాన్ని స్టేటస్‌లో పెట్టడం వల్ల వ్యక్తిగత జీవితం ఒక తెరిచిన పుస్తకంలా మారుతుంది. రు ఎక్కడ ఉన్నారు? ఎవరితో ఉన్నారు? ఏం తింటున్నారు? అనేది ఇతరులకు సులభంగా తెలిసిపోతుంది. దీనివల్ల సైబర్ నేరాలు పెరిగే అవకాశం ఉండటమే కాకుండా, పై ఇతరులకు ఒక రకమైన అభిప్రాయం ఏర్పడుతుంది. ముఖ్యంగా ఆఫీస్ సహచరులు లేదా బంధువుల మధ్య ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉంది. ప్రతి చిన్న గొడవను స్టేటస్‌లో పెట్టి పరోక్షంగా సెర్లు వేయడం వల్ల సంబంధాలు మరింత దెబ్బతింటాయి. జీవితాన్ని ఆస్వాదించడం

అంటే దాన్ని కెమెరాలో బంధించి స్టేటస్‌లో పెట్టడం కాదు, ఆ క్షణాన్ని మనస్ఫూర్తిగా అనుభవించడం. స్టేటస్‌లు పెట్టడం తప్పు కాదు, కానీ అది దైనందిన జీవితాన్ని శాసించే స్థాయికి వెళ్లకూడదు. ఫోన్ పక్కన పెట్టి ఎదురుగా ఉన్న మనుషులతో మాట్లాడటం, మనసు విప్పి చర్చించడం వల్ల కలిగే తృప్తి ఏ డిజిటల్ వ్యూస్‌లోనూ దొరకదు.

# ఆత్మహత్యలకు డిప్రెషన్ మాత్రమే కారణం కాదా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆత్మహత్య అనగానే సాధారణంగా అందరూ అది మానసిక ఒత్తిడి లేదా డిప్రెషన్ వల్ల జరిగిందని భావిస్తారు. లేదంటే సమాజం, కుటుంబ పరిస్థితులు అనేక కారణాలు ఉన్నాయని అనుకుంటారు. అయితే, సూసైడ్ చేసుకోవాలనే ఆలోచనల వెనుక ఉన్న షాకింగ్ నిజాన్ని తాజా పరిశోధనలు బయటపెట్టాయి. సాధారణంగా ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే, వారు తీవ్రమైన మనస్తాపంలో ఉన్నారని లేదా డిప్రెషన్‌తో బాధపడుతున్నారని మనం అందరూ అనుకుంటాం. "అంత కష్టం ఏం వచ్చిందో" పాపం అని బాధపడతాం. కానీ, యూనివర్సిటీ ఆఫ్ ఉతా హెల్త్ పరిశోధకులు చేసిన తాజా అధ్యయనం ప్రకారం.. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన కేవలం మానసిక జబ్బుల వల్లే రాదని, దీనికి జన్యుపరమైన కారణాలు కూడా ఉండవచ్చని తేలింది. చాలా సందర్భాల్లో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తులకు ఎలాంటి మానసిక సమస్యలు ఉన్నట్లు రికార్డుల్లో ఉండదు. వారు అంతకుముందు ఎప్పుడూ డిప్రెషన్‌కు గురైనట్లు లేదా చికిత్స తీసుకున్నట్లు ఆధారాలు కనిపించవు. ఇలాంటి వారిపై పరిశోధకులు దృష్టిసారించారు. సుమారు 2,700 మందికి పైగా మరణించిన వ్యక్తుల జన్యువులను విశ్లేషించగా, ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూశాయి. మానసిక సమస్యలు ఉన్నవారిలో కనిపించే జన్యువుల కంటే, ఎలాంటి ముందస్తు

లక్షణాలు లేకుండా ఆత్మహత్య చేసుకున్న వారిలో జన్యువులు భిన్నంగా ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అంటే, ఆత్మహత్య చేసుకునే ప్రమాదం అనేది డిప్రెషన్, యాంగ్జైటీ లేదా పీటీఎస్‌డీ వంటి సమస్యలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా కూడా పని చేయవచ్చు. ఇప్పటివరకు ఆత్మహత్యలను నివారించడానికి కేవలం డిప్రెషన్ తగ్గించే మందులు లేదా కౌన్సెలింగ్‌పైనే వైద్యులు ఆధారపడుతున్నారు. అయితే, కొంతమందిలో జన్యుపరంగానే ఈ రిస్క్ ఉన్నప్పుడు, దాన్ని గుర్తించడానికి వేరే మార్గాలు వెతకాల్సి ఉంటుందని ఈ స్టడీ చెబుతోంది. ఈ జెనెటిక్ రిస్క్ ఫ్యాక్టర్లను ముందుగానే గుర్తిస్తే, భవిష్యత్తులో ప్రాణాలు కాపాడేందుకు కొత్త రకమైన చికిత్సలు మరియు పరీక్షలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఆత్మహత్య అనేది కేవలం ఒక వ్యక్తి బలహీనత కాదు. దాని వెనుక అంతుచిక్కని సైన్స్ దాగి ఉంది. ఈ కొత్త ఆవిష్కరణలు మానసిక ఆరోగ్య రంగంలో సరికొత్త మార్పులకు దారితీయవచ్చు.

# వాయు కాలుష్యంతో పుట్టబోయే బిడ్డ మెదడుపై కూడా ప్రభావం





**హైదరాబాద్ పెన్ పవర్:** వాయు కాలుష్యం కేవలం పెద్దలకే కాదు, గర్భంలో ఉన్న శిశువుల మెదడుపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గర్భిణులు కాలుష్యానికి గురైనప్పుడు నైట్రోజన్ డయాక్సైడ్, బ్లాక్ కార్బన్ వంటి కణాలు బిడ్డ మెదడు ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయి. ఐక్యూ తగ్గడం, ఆటిజం వంటి న్యూరో డెవలప్‌మెంటల్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కరోనా తర్వాత భారతదేశానికి ఎదురవుతున్న అతిపెద్ద ప్రమాదం వాయు కాలుష్యం అని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల ఊపిరితిత్తుల సమస్యలే కాకుండా కళ్లు, గుండెతోపాటు మొత్తం శరీరానికి పెను ప్రమాదంగా మారుతుందని పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రంగా వాయు కాలుష్యం మన భారతదేశాన్ని ఇబ్బంది పెడుతుందని పరిశోధకులు అంటున్నారు. ఢిల్లీ ఆస్పత్రిలో 20 నుంచి 30% వరకు ఊపిరితిత్తుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేషెంట్లే ఎక్కువగా ఉన్నారని లెక్కలు చెబుతుండటం.. దీనికి నిదర్శనంగా చెబుతున్నారు. అయితే.. ఈ వాయు కాలుష్యం వల్ల భూమిపైన జీవిస్తున్న మనకే కాకుండా.. భూమిపై అడుగు పెట్టబోయే పుట్టబోయే బిడ్డ మెదడును కూడా దెబ్బతీస్తుందని తాజా రిపోర్ట్స్ చెబుతున్నాయి. గర్భంతో ఉన్న మహిళలు వాయు కాలుష్యానికి గురైనప్పుడు నైట్రోజన్ డయాక్సైడ్, ఫైన్ పార్టికులేట్ మేటర్ బ్లాక్ కార్బన్ వంటి కాలుష్యాలు గర్భంలో ఉన్న శిశువు మెదడుకు ప్రమాదంగా మారాయి. గర్భధారణ సమయంలో హెయిర్ పొల్యూషన్ బారిన మహిళలు పడడం వల్ల అభివృద్ధి చెందుతున్న శిశువు మెదడు ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని లాండ్ సెట్ ప్లానిటరీ హెల్త్ జర్నల్ లో పబ్లిష్ అయిన ఒక అధ్యయనం పేర్కొంది. రెండు లేదా మూడు నెలల ప్రెగ్నెన్సీ సమయంలో ఈ ప్రభావం అధికంగా ఉండవచ్చని తెలిపింది. బార్సిలోనా లైఫ్ స్టడీ కోహట్ ఆధారంగా 754 గర్భిణీలపై వాయు కాలుష్య ప్రభావాలను పరిశోధకులు స్టడీ చేయగా స్పెషలైజ్డ్ అల్ట్రాసౌండ్ ద్వారా ఫీటల్ బ్రెయిన్ స్ట్రక్చర్లను విశ్లేషించారు. గర్భిణీ స్త్రీ వాయు కాలుష్యానికి గురైనప్పుడు నైట్రోజన్ డయాక్సైడ్, ఫైన్ పార్టీక్యులేట్ మ్యాటర్, బ్లాక్ కార్బన్ వంటి కాలుష్యాలు శిశువు మెదడుపై ప్రభావం చూపుతాయని వైద్యులు అంటున్నారు. గర్భిణీ స్త్రీ వాయు కాలుష్యం ప్రభావానికి గురైతే బిడ్డ మెదడు అభివృద్ధిపై ప్రభావంతో పాటు పుట్టిన తర్వాత ఐక్యూ లెవెల్ తగ్గే ప్రమాదం ఉందని వైద్యులు అంటున్నారు. దీంతోపాటు ఆటిజం వంటి న్యూరో డెవలప్మెంటల్ సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు డాక్టర్ జి.లతా ఎంబిబిఎస్, ఎండి.. వాయు కాలుష్యం వల్ల గర్భిణీ స్త్రీ ముందస్తు ప్రసవం అయ్యే ప్రమాదంతో పాటు ఆ సమయంలో పుట్టిన బిడ్డ మెదడు పూర్తిగా అభివృద్ధి కాకపోవడం.. అలాగే.. పలు అనారోగ్య సమస్యలు పెంచే అవకాశం ఉందని అంటున్నారు. వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా ఆ ప్రాంతాన్ని పూర్తిగా అవాయిడ్ చేస్తే.. కొంత బెటర్ అని వైద్యులు సూచిస్తున్నారు.

## పాప్‌కార్న్‌ను ఇలా తిన్నారనుకోండి!



**హైదరాబాద్ పెన్ పవర్:** పాప్‌కార్న్‌ను సరైన పద్ధతిలో తినకపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. పాప్‌కార్న్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని.. అది జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని.. కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుందన్నారు. పాప్‌కార్న్.. పిల్లల నుంచి పెద్దల వరకు ఇష్టపడి తినే స్నాక్. సరైన పద్ధతిలో దీనిని తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని.. అలాగే మార్కెట్‌లో దొరికే వివిధ రకాల ఫ్లేవర్డ్ పాప్‌కార్న్‌ల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. అవి ఆరోగ్యానికి హానికరం అని చెప్పారు. పోషకాహార నిపుణుల ఇలా అన్నారు.. ఎలాంటి కృత్రిమ రుచులు, అధిక ఉప్పు లేదా వెన్న లేని సాదా పాప్‌కార్న్ మన శరీరానికి ముఖ్యమైన పోషకాలు అందిస్తుంది. పాప్‌కార్న్‌లో ఉండే అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రేగు కదలికలను పెంచి, మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. పాప్‌కార్న్‌లో ఉండే ఫైబర్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్(ఒఆఒ) స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది, హృదయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అటు ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో దోహదపడుతుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ఒక చక్కటి స్నాక్‌గా ఉపయోగపడుతుంది. పాప్‌కార్న్‌లో పాలీఫినాల్స్ లాంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్‌ను నశింపజేసేలా చేస్తాయి. తద్వారా క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. యాంటీఆక్సిడెంట్ల సమృద్ధి వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో సహాయపడుతుంది. ఇది చర్మం ముడతలు పడటం, అల్జీమర్స్, జుట్టు రాలడం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. పాప్‌కార్న్‌లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైబర్ కారణంగా కడుపు నిండుగా ఉన్న అనుభూతిని ఇస్తుంది. త్వరగా ఆకలి వేయకుండా చేస్తుంది. దీని వల్ల శరీర బరువు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి స్నాక్. పాప్‌కార్న్ సహజంగా గ్లూటెన్ రహితమైనది. గ్లూటెన్ అలర్జీ ఉన్నవారు లేదా గ్లూటెన్ రహిత ఆహారాన్ని ఇష్టపడేవారికి ఇది మంచి ఆప్షన్.

## చికెన్, మటన్ లివర్ ఏది డేంజర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** చికెన్, మటన్ లివర్ రెండూ పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారాలు. అయితే, వీటిలో ఇనుము, విటమిన్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, కొందరికి ఆరోగ్యపరమైన సమస్యలను తెచ్చిపెడతాయి. కిడ్నీలో రాళ్లు, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు ఉన్నవారు, గర్భిణీ స్త్రీలు వీటిని తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. నాన్ వెజ్ ప్రియులకు వారానికి ఒక రోజు మాంసం తినే అలవాటు సర్వసాధారణం. ఈ క్రమంలోనే చికెన్ లివర్, మటన్ లివర్‌లను ఎక్కువగా తింటుంటారు. ఈ రెండు ఆహార పదార్థాలలో అనేక పోషకాలు దాగున్నాయి. అందుకే మాంసాహారం ఇష్టపడే చాలామంది చికెన్, మటన్ లివర్‌ను ఇష్టంగా తింటారు. అయితే, వీటిలో ఆరోగ్యానికి ఏది మంచిది, ఎవరు వీటిని తినకూడదు అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందామా.. చికెన్ లివర్ తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. చికెన్ లివర్‌లో ఐరన్, సెలీనియం, విటమిన్ ఏ, బీ12, ఫోలేట్, ప్రొటీన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఉండే సెలీనియం క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించడంలో సహాయపడుతుంది. అదనంగా, విటమిన్ ఏ, బీ12 కంటి ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి చక్కెర స్థాయిలను నియంత్రించడంలో తోడ్పడుతుంది. ఉడికించిన చికెన్ లివర్‌ను మితంగా తినడం వల్ల శరీర కొవ్వు తగ్గుతుందని చెబుతుంటారు. మటన్ లివర్ విషయానికి వస్తే.. చాలామంది చికెన్ లివర్ కంటే మటన్ లివర్ తినడానికి ఎక్కువ ఇష్టపడతారు. మటన్ లివర్‌లో విటమిన్లు ఏ, డీ, బీ12, జింక్, పొటాషియం, కాపర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. రక్తహీనతతో బాధపడేవారికి మటన్ లివర్ ఒక మంచి ఆహారం అని చెప్పొచ్చు. ఇది రక్త స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది. విటమిన్ బీ12 శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తుంది. అయితే ఇన్ని పోషకాలు ఉన్న చికెన్, మటన్ లివర్‌ను కొందరు తినకూడదు. అలా తింటే లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు, అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు, గుండె జబ్బులతో బాధపడుతున్నవారు, గర్భిణీ స్త్రీలు చికెన్ లేదా మటన్ లివర్‌ను తినకూడదు. ఈ వ్యక్తులు తినడం వల్ల లేనిపోని అనారోగ్య సమస్యలు వస్తాయి.

## గుండెపోటు లక్షణాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల కాలంలో గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ అనేవి ఆకస్మిక మరణాలకు కారణమవుతున్నాయి. అయితే, గుండెపోటు రావడానికి ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించి ముందుగా జాగ్రత్త పడితే ప్రాణాలను కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన గుండెపోటుకు 10 నుంచి 15 నిమిషాల ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. గుండెపోటు ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రభావితం చేస్తున్న తీవ్రమైన వ్యాధి. చాలా సందర్భాల్లో ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు పోతున్నాయి. మరికొందరైతే ఉన్నస్థలంలోనే కుప్పకూలిపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ అనేవి ఇప్పుడు మనిషికి ప్రాణాంతకంగా మారాయి. అయితే, గుండెపోటుకు ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించి జాగ్రత్త పడితే ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరేలీకి చెందిన బీజేపీ ఎమ్మెల్యే శ్యామ్ బిహారీ లాల్ గుండెపోటుతో మరణించారు. ఆస్పత్రికి తరలించి చికిత్స అందించేలోపే ఆయన తుదిశ్వాస విడిచారు. అయితే, గుండెపోటుకు ముందు కనిపించిన లక్షణాలను నిర్లక్ష్యం చేయడం వల్లే ఆయన కొంత ముందుగా ఆస్పత్రికి రాలేకపోయారని, దీంతో తాము ఆయన ప్రాణాలు కాపాడలేకపోయామని వైద్యులు వెల్లడించారు. బిహారీ లాల్‌కు అకస్మాత్తుగా ఛాతిలో తీవ్రమైన నొప్పి వచ్చింది. అయితే, ఆయన దాన్ని తేలికగా తీసుకున్నారు. అందుకే ఆయన త్వరగా ఆస్పత్రికి రాలేదు. పరిస్థితి విషమించిన తర్వాత ఆస్పత్రిలో చేరారని, కొంత సమయానికే ఆయన మరణించారని వైద్య నివేదికలు పేర్కొన్నాయి. వైద్యుల ప్రకారం.. ప్రతి వ్యక్తికి గుండెపోటుకు ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో ఆ లక్షణాలు 10 నుంచి 15 నిమిషాల ముందుగానే కనిపిస్తాయి. మరికొందరిలో 4-5 గంటల్లో కనిపిస్తాయి. గుండెలోని అడ్డంకులు రక్తం సరిగ్గా పంపింగ్ కాకుండా నిరోధిస్తున్నాయనడానికి ఇదొక హెచ్చరిక సంకేతం. ఈ పంపింగ్ సమస్య వచ్చిన వెంటనే ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఛాతినొప్పి గుండెపోటుకు ప్రధాన సంకేతం. దీన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం కావచ్చు. తీవ్రమైన ఛాతీ నొప్పిని విస్మరించకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



## వైట్ డ్రెస్‌లో ఫారియా మాయ

'జాతిరత్నాలు' సినిమాతో 'చిట్టి'గా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకున్న పొడుగు కాళ్ళ సుందరి ఫారియా అబ్దుల్లా. తన హైట్, గ్లామర్‌తో ఇండస్ట్రీలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ, వెండితెరపై కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ యాక్టివ్‌గా ఉంటారు. 2026 న్యూ ఇయర్ సందర్భంగా ఈ బ్యూటీ షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఈ లేటెస్ట్ ఫొటోషూట్?లో ఫారియా క్రీమ్ వైట్ కలర్ ఆఫ్ షోల్డర్ డిజైనర్ డ్రెస్?లో మెరిసిపోతున్నారు. ఈ డ్రెస్ కింది భాగంలో నలుపు రంగుతో వేసిన స్కెచ్ ఆర్ట్ డిజైన్ చాలా కొత్తగా, ఆర్టిస్టిక్?గా ఉంది. మోకాళ్ళ వరకు ఉండే ఈ ట్రెండీ అవుట్‌ఫిట్‌లో ఆమె లుక్ చాలా క్లాసీగా, అంతే స్టైలిష్‌గా కనిపిస్తోంది. స్టైలింగ్ విషయంలో ఫారియా ఎప్పుడూ కొత్తదనం చూపిస్తారు.ఈ లుక్?లో చెవులకు పెద్ద సైజు ముత్యాల కమ్మలు ధరించి రాయల్ లుక్?ను సొంతం చేసుకున్నారు. జుట్టును సగం పైకి కట్టి మిగిలిన కురులను భుజాలపైకి వదిలేసి ఆమె ఇచ్చిన ఫోజులు కుర్రాళ్ళను కట్టిపడేస్తున్నాయి. డ్రెస్?పై ఉన్న బ్లాక్ ప్రింట్‌కు మ్యాచింగ్?గా నల్లటి పాయింటెడ్ హీల్స్ ధరించి పర్‌ఫెక్ట్‌గా రెడీ అయ్యారు. ఫారియా కెరీర్ విషయానికి వస్తే, 2025 ఆమెకు అంతగా కలిసి రాలేదనే చెప్పాలి. 'మత్తు వదలరా 2', 'గుర్రం పాపిరెడ్డి' వంటి సినిమాల్లో నటించినా, అవి ఆమె కెరీర్ గ్రాఫ్‌ను పెంచలేకపోయాయి.సినిమాలైతే వచ్చాయి కానీ, స్టార్ హీరోయిన్ రేంజ్?ను మాత్రం అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆమె చేతిలో చెప్పుకోదగ్గ భారీ ప్రాజెక్టులేవీ లేవు. అయితే, 2026లో మాత్రం గట్టిగా కొట్టాలనే కసి ఆమెలో కనిపిస్తోంది. "హ్యాపీ న్యూ ఇయర్ మై ఫ్యామిలీ.. 2026లో దుమ్మురేపుదాం" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ ఆమె ఆత్మవిశ్వాసాన్ని చూపిస్తోంది. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా తన గ్లామర్, టాలెంట్?తో ఫారియా ఈ ఏడాదైనా సాలిడ్ బ్రేక్ అందుకుంటుందేమో చూడాలి. ఆమెలోని ఈ కొత్త ఎనర్జీ చూస్తుంటే కచ్చితంగా బౌన్స్ బ్యాక్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# గందరగోళంలోకి నెట్టేసిన శ్రద్ధా



-సాహో- చిత్రంతో తెలుగు వారికి సుపరిచితమైన నటి శ్రద్ధా కపూర్. తనదైన అందం, నట ప్రతిభతో యువహృదయాలను గెలుచుకున్న ఈ బ్యూటీని ఆరాధించని బోయ్స్ లేరంటే అతిశయోక్తి కాదు. శ్రద్ధా ఇటీవల స్త్రీ2 లోను అద్భుత నటనతో ఆకట్టుకుంది. హారర్ సినిమాలో శ్రద్ధా నటనకు మంచి మార్కులే పడ్డాయి. తదుపరి క్రిష్ 4లోను శ్రద్ధా కపూర్ నటించనుంది. ఇక శ్రద్ధా నిరంతర ఇన్ స్టా పోస్టులు ఇంటర్నెట్ లో హాట్ టాపిగ్గా మారుతున్నాయి. ఈ భామ తాజాగా పింక్ ఫ్రాక్ ధరించిన ఓ అందమైన ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసి, దాంతో పాటే ఒక కొటేషన్ కూడా ఇచ్చింది. --గులాబ్ అంటే గులాబీ, గులాబీలు ఎరుపు, ఎరుపు అంటే లాల్, కానీ గులాబీ అంటే పింక్? సరైన గందరగోళం-- అని ఒక కవితను రాసింది. అయితే ఈ కవిత్వం పాఠకుల్ని తీవ్ర గందరగోళంలోకి నెట్టింది. శ్రద్ధాను సోషల్ మీడియాల్లో అనుసరిస్తున్న లక్షలాది మంది కన్ఫ్యూజన్ లోకి వెళ్లిపోయారు. ఈ రంగు-పద విరుద్ధతను హైలైట్ చేసిన విధానం ఆకర్షణీయంగా ఉన్నా, శ్రద్ధా లోతైన పరిభాషను అర్థం చేసుకోవడం కుర్రాళ్ల వల్ల కాలేదు. -గులాబ్- అనే పువ్వుకు మూలం రోజ్. చాలా గులాబీలు ఎరుపు రంగులో ఉంటాయి... అని కూడా ఇందులో వివరంగా ఉంది. అయితే శ్రద్ధా విసిరిన పజిల్‌ను పూరించడానికి ప్రయత్నించిన అభిమానులు ఇంకా కన్ఫ్యూజన్ లోనే ఉన్నారు. శ్రద్ధా 9.3 కోట్ల మంది ఫాలోవర్లతో భారతీయ చిత్రపరిశ్రమలో క్రేజీ హీరోయిన్ గా వెలిగిపోతోంది. ఈ పోస్ట్ చేసిన మొదటి 60 నిమిషాల్లోనే 10,000 కంటే ఎక్కువ కామెంట్లు వినిపించాయి.ఈ పోస్ట్ కి సోషల్ మీడియాల్లో ఫ్యాన్స్ ఛమత్కారంగా స్పందించారు. శ్రద్ధ మాత్రమే భాషా సంక్షోభాన్ని ఇంత సౌందర్యంగా కనిపించేలా చేయగలదు! అని ఒకరు రాసారు. చాలామంది ఆమె -స్త్రీ- వ్యక్తిత్వాన్ని ప్రస్తావించారు. గులాబీ-గులాబీ తర్కం కంటే ఓ -స్త్రీ- రహస్యాన్ని కనుగొనడం సులభం అని కొందరు సరదాగా వ్యాఖ్యానించారు. మొత్తానికి శ్రద్ధా ఫజిల్ తాలూకా గందరగోళం నుంచి బయటపడటం ఎవరి వల్లా కాలేదు!

## నీ అవసరం జట్టుకు లేదు.. తప్పించడానికి కారణం లేకున్నా సీనియర్‌పై వేటు





**హైదరాబాద్ పెన్ పవర్:** వన్డేల్లో అద్భుత గణాంకాలు.. పూర్తి ఫిట్ నెస్ తో ఉన్నానని నిరూపించుకున్నాడు.. ఫామ్ లేదంటే డొమెస్టిక్ క్రికెట్ లో సత్తా చాటాడు.. జట్టులో సీనియర్ పేసర్.. బోలెడంత అనుభవం.. టీమిండియాలో ఖచ్చితంగా ఉండడానికి అర్హుడు. అయినప్పటికీ న్యూజిలాండ్ తో జరగబోయే వన్డే సిరీస్ కు ఎంపిక చేయలేదు. ఇవన్నీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ గురించి చెబుతున్న మాటలు. టీమిండియా ఫాస్ట్ బౌలర్ గా భారత జట్టులో తన మార్క్ వేసిన వేసిన షమీకి ప్రస్తుతం కష్టకాలం నడుస్తోంది. షమీ ఎంత బాగా బౌలింగ్ చేసినా సెలక్టర్లు భారత జట్టుకు తన అవసరం లేదని చెప్పేస్తున్నారు.బుమ్రాకు రెస్ట్ ఇవ్వడం.. అదే సమయంలో విజయ్ హజారే ట్రోఫీలు షమీ సత్తా చాటడంతో ఈ స్టార్ బౌలర్ రీ ఎంట్రీ ఖాయమనుకున్నారు. అయితే సెలక్టర్లు షమీకి మరోసారి మొండి చెయ్యి చూపించారు. మరోవైపు సిరాజ్ ను సెలక్ట్ చేసినా షమీకి మాత్రం చెక్ పెట్టారు. షమీని ఎంపిక చేయకపోవడానికి కారణం కూడా లేదు. బహుశా 2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికల్లో ఈ బెంగాల్ పేసర్ లేకపోవచ్చు. 35 ఏళ్ళ షమీ ఎప్పుడు గాయపడతాడో తెలియదు. ఫిట్ నెస్ కాపాడుకొని 2027 వన్డే వరల్డ్ కప్ వరకు కొనసాగడం కష్టమే. దీంతో షమీని సెలక్టర్లు పక్కనే పెట్టేస్తున్నారు.

**ఐపీఎల్ లో ఘోరంగా విఫలం:**

వాస్తవానికి ఐపీఎల్ లో ఘోరంగా విఫలం కావడం షమీ కెరీర్ పై ప్రతికూల ప్రభావం చూపించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున 9 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. అప్పటికే ఫిట్‌నెస్, ఫామ్ తో ఇబ్బందిపడిన షమీకి ఇంగ్లాండ్ తో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు చోటు దక్కలేదు. ఆ తర్వాత ఆస్ట్రేలియా ఏ సిరీస్ లోనూ ఇండియా ఏ జట్టులో స్థానం దక్కలేదు. ఆ తర్వాత ముగిసిన దులీప్ ట్రోఫీలోనూ కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకొని నిరాశపరిచాడు. ఓవరాల్ గా షమీ అంతర్జాతీయ కెరీర్ ముగిసినట్టుగానే కనిపిస్తుంది.

**చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ:**

35 ఏళ్ల షమీ ఐపీఎల్ లో పేలవ ప్రదర్శన తర్వాత గాయపడ్డాడు. ఆ తర్వాత పూర్తి ఫిట్ నెస్ సాధించి రంజీ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు. నాలుగు మ్యాచ్ ల్లో 20 వికెట్లు పడగొట్టి ఫామ్ లోకి వచ్చాడు. ఆ తర్వాత టీ20 ఫార్మట్ లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ రాణించాడు. ఏడు మ్యాచ్‌ల్లో 14.93 సగటుతో 16 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో ఐదు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

**న్యూజిలాండ్ తో సిరీస్ కు భారత వన్డే జట్టు**

శుభమాన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్, నితీశ్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్, యశస్వి జైస్వాల్

## కేకేఆర్ నుంచి ముస్తాఫిజుర్ ఔట్.. అధికారికంగా ప్రకటించిన కోల్‌కతా నైట్ రైడర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంఛైజీ కీలక నిర్ణయం తీసుకుంది. బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను జట్టు నుంచి రిలీజ్ చేసింది. ఈ మేరకు శనివారం (జనవరి 3) కేకేఆర్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "రాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్‌కు ముందు బంగ్లాదేశ్ ప్లేయర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను జట్టు నుంచి తప్పించాలని బీసీసీఐ ఆదేశించింది. బీసీసీఐ ఆదేశం మేరకు అతడిని స్క్వాడ్ నుంచి రిలీజ్ చేశాం. ఐపీఎల్ నిబంధనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంచుకుంటాం" అని కేకేఆర్ ప్రకటనలో పేర్కొంది. ముస్తాఫిజుర్ స్థానంలో రిచర్డ్ గ్లీసన్, ఫజల్హక్ ఫారూఖీ, స్పెన్సర్ జాన్సన్ ఈ ముగ్గురిలో ఒకరిని జట్టులోకి తీసుకోవాలని భావిస్తోన్నట్లు సమాచారం.

అసలు ఏం జరిగిందంటే..?కోల్శ్రీకత్తా నైట్శ్రీరైడర్స్ టీం నుంచి బంగ్లాదేశ్ స్టార్ ముస్తఫిజుర్ రెహ్మాన్శ్రీను రిలీజ్ చేయాలని కేకేఆర్ యాజమాన్యాన్ని బీసీసీఐ ఆదేశించింది. ఇటీవల భారత పొరుగు దేశంలో బంగ్లాదేశ్శ్రీలో హిందువులపై అఘాయిత్యాలు పెరిగిపోవడంతో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ క్రికెటర్శ్రీకు ఐపీఎల్శ్రీలో ఆడేందుకు అనుమతి ఇవ్వడం సమంజసం కాదని భావించి బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది.

ముస్తాఫిజుర్ రెహ్మాన్శ్రీను వదిలేసుకున్న క్రమంలో రీప్లేస్శ్రీమెంట్‌కు కేకేఆర్‌కు బీసీసీఐ అనుమతి ఇచ్చింది. 2026 ఐపీఎల్ సీజన్ కోసం జరిగిన మినీ వేలంలో రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌తో ఆక్షన్‌లో నిలిచిన ముస్తఫిజుర్శ్రీను 9.20 కోట్లకు కేకేఆర్ జట్టు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మంచి ఫామ్‌లో ఉండటంతో ముస్తాఫిజుర్ కోసం చెన్నై, ఢిల్లీ జట్లుతో పోటీ పడి మరీ కేకేఆర్ దక్కించుకుంది. తద్వారా ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన బంగ్లా ప్లేయర్ గా ముస్తాఫిజుర్ నిలిచాడు. కానీ ఇరుదేశాల మధ్య చోటు చేసుకున్న పరిస్థితుల వల్ల అతడికి 2026 సీజన్ ఐపీఎల్ ఆడే అవకాశం లేకుండా పోయింది.

## ముస్తాఫిజుర్ రెహమాన్‌ను రిలీజ్ చేసిన KKR.. రూ. 9.20 కోట్లు వాపసు వస్తుందా..?





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ ను రూ.9.20 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను జట్టు నుంచి రిలీజ్ చేసింది. ఈ మేరకు శనివారం (జనవరి 3) కేకేఆర్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్శ్రీలో హిందువులపై అఘాయిత్యాలు పేట్రేగిపోవడంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య స్నేహపూర్వక సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ బంగ్లా పేసర్ ను రిలీజ్ చేయాలని కేకేఆర్ యాజమాన్యాన్ని బీసీసీఐ ఆదేశించింది. ఈ కారణంగా ఈ బంగ్లా పేసర్ ను కేకేఆర్ రిలీజ్ చేసింది. ముస్తాఫిజుర్ ను రిలీజ్ చేయడంతో ఇప్పుడు అతని కోసం ఖర్చు చేసిన డబ్బు మొత్తం 9.20 కోట్ల పూర్తి వాపసును పొందే అవకాశం ఉందని లీగ్ వర్గాలు తెలిపాయి. ఐపీఎల్ రూల్స్ ప్రకారం దౌత్యపరమైన లేదా భద్రతాపరమైన కారణాల వల్ల ఒక ఆటగాడిని జట్టు నుండి ఉపసంహరించుకున్నప్పుడు ఫ్రాంచైజీ సాధారణంగా ఆ ఆటగాడి మొత్తం వేలం ధరను తిరిగి వారి పర్స్‌లో జమ చేసుకునే హక్కును కలిగి ఉంటుంది.రూ.9.2 కోట్ల రీ ఫండ్ కేకేఆర్ జట్టుకు లభించడంతో ఆ ధరకు నాణ్యమైన ఆటగాడిని ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్థానంలో నియమించుకోవచ్చు. కేకేఆర్ ఖాతాలో రూ.9.20 కోట్లు జమ అవుతాయి. ముస్తాఫిజుర్ రెహ్మాన్శ్రీను వదిలేసుకున్న క్రమంలో రీప్లేస్శ్రీమెంట్‌కు కేకేఆర్‌కు బీసీసీఐ అనుమతి ఇచ్చింది. 2026 ఐపీఎల్ సీజన్ కోసం జరిగిన మినీ వేలంలో రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌తో ఆక్షన్‌లో నిలిచిన ముస్తఫిజుర్శ్రీను 9.20 కోట్లకు కేకేఆర్ జట్టు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మంచి ఫామ్‌లో ఉండటంతో ముస్తాఫిజుర్ కోసం చెన్నై, ఢిల్లీ జట్లుతో పోటీ పడి మరీ కేకేఆర్ దక్కించుకుంది. తద్వారా ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన బంగ్లా ప్లేయర్ గా ముస్తాఫిజుర్ నిలిచాడు. కానీ ఇరుదేశాల మధ్య చోటు చేసుకున్న పరిస్థితుల వల్ల అతడికి 2026 సీజన్ ఐపీఎల్ ఆడే అవకాశం లేకుండా పోయింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com